Visit us @ www.sooryasena.com

RNI.No.: TELTEL/2023/85598

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక




Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

శనివారం SATURDAY || 16.05.2026 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 3 సంచిక (Issue) : 242 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah

# ఏపీ అంటే 'అడ్వాన్స్‌డ్ ప్రదేశ్'..


**చంద్రబాబు ఆలోచనలు మామూలుగా ఉండవు: రాజ్ నాథ్ సింగ్**

**ఏపీని దేశానికే రక్షణ హబ్‌గా మార్చే ప్రణాళికలో భాగంగా కీలక అడుగులు**

**కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటుకు 8 కంపెనీల సంయుక్త ప్రయత్నం**

**రక్షణ ఉత్పత్తి, ఎగుమతుల్లో భారత్ అపూర్వ వృద్ధి సాధించిందని వెల్లడి**

**అమరావతి,** మే, 15 (సూర్యసేన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌ను దేశ రక్షణ రంగ పటంలో అగ్రస్థానంలో నిలుపుతూ, రాష్ట్ర చరిత్రలోనే ఒక చారిత్రక అధ్యాయానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అనంతపురం జిల్లా పుట్టపర్తి వేదికగా శుక్రవారం వేల కోట్ల రూపాయల విలువైన నాలుగు కీలక రక్షణ రంగ ప్రాజెక్టులకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఏపీ సీఎం చంద్రబాబుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా, యావత్ భారత రక్షణ రంగ స్వావలంబన ప్రయాణంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, పాలనా సామర్థ్యంపై ప్రశంసల వర్షం కురిపించారు. "నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎందరో నాయకులను చూశాను. కానీ,టెక్నాలజీ పట్ల చంద్రబాబుకు ఉన్న పట్టు, అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత, భవిష్యత్తును అంచనా వేయగల ఆయన దూరదృష్టి చాలా అరుదుగా కనిపిస్తుంది. ఆయన ఆలోచనలు ఎప్పుడూ చిన్నవిగా ఉండవు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషికి కేవలం భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయ వేదికలపైనా ప్రశంసలు దక్కాయి" అని కొనియాడారు. గూగుల్ వంటి బహుళజాతి సంస్థ తన ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఏపీని ఎంచుకోవడమే చంద్రబాబు సామర్థ్యానికి నిదర్శనమని అన్నారు. "చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అంటే ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదు, 'అడ్వాన్స్‌డ్ ప్రదేశ్'గా ఎదుగుతుందన్న పూర్తి విశ్వాసం నాకుంది" అని రాజ్ నాథ్ ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజలకు ప్రపంచస్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో టిమ్స్ ఏర్పాటు చేశాం: కేటీఆర్

హైదరాబాద్ మే, 15 (సూర్యసేన ప్రతినిధి): ఎర్రగడ్డలోని టిమ్స్ ఆస్పత్రి పనులను శుక్రవారం ఉదయం కేటీఆర్ పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "హైదరాబాద్‌లో AIIMS స్థాయి వైద్యం అందించేలా టిమ్స్‌ను ఆలోచించి రూపకల్పన చేశాం" అని తెలిపారు. సనత్‌నగర్ టిమ్స్ కోసం 22 ఎకరాల విస్తీర్ణాన్ని వినియోగించామని పేర్కొన్నారు. అత్యాధునిక టెక్నాలజీ, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో హాస్పిటల్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులకు పోటీగా పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం టిమ్స్‌ను తీసుకువచ్చిందని అన్నారు. హైదరాబాద్‌లో సనత్‌నగర్, ఎల్‌బీనగర్, ఆల్వాల్ ప్రాంతాల్లో టిమ్స్ హాస్పిటల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. వరంగల్‌లో 2000 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. నిమ్స్ ఆసుపత్రిని కూడా భారీ స్థాయిలో విస్తరణ పనులు మొదలుపెట్టామని చెప్పారు. సనత్‌నగర్ టిమ్స్‌లో మొత్తం మూడు బ్లాకులు నిర్మించామని తెలిపారు.



300 ICU బెడ్స్‌తో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. రోగుల బంధువుల కోసం ప్రత్యేక ధర్మశాల ఏర్పాటు చేశామని తెలిపారు. రూ.1200 కోట్ల వ్యయంతో టిమ్స్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. "కేసీఆర్ ప్రభుత్వం కొనసాగి ఉంటే ఈ ఆసుపత్రి రెండేళ్ల క్రితమే పూర్తయ్యేది" అని తెలిపారు. ఈ టిమ్స్‌లో 16 అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేశామని కేటీఆర్ తెలిపారు. MRI, CT Scan సహా అన్ని డయాగ్నస్టిక్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ప్రత్యేక ఎక్రూ సూట్స్ కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కిడ్నీ సంబంధిత వ్యాధులపై ప్రత్యేక పరిశోధనలు జరిగేలా సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. దేశంలోనే అత్యధిక వైద్య సిబ్బందితో కూడిన ప్రభుత్వ వైద్య వ్యవస్థగా టిమ్స్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రత్యేక రీసెర్చ్ బ్లాక్స్, అకాడెమిక్ సదుపాయాలు కూడా ఏర్పాటు చేశామని వెల్లడించారు. భారీ ఆడిటోరియం నిర్మాణం కూడా చేపట్టినట్లు తెలిపారు. ఒకేసారి 1000 కార్లు పార్క్ చేసేలా ఆధునిక పార్కింగ్ వ్యవస్థ ఏర్పాటు చేశామని చెప్పారు. "టిమ్స్ హాస్పిటల్ డిజైన్ దేశంలోనే అత్యుత్తమ ప్రభుత్వ వైద్య నిర్మాణాల్లో ఒకటి" అని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యవసర సేవల కోసం ప్రత్యేక ఎమర్జెన్సీ ర్యాంప్ నిర్మించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 350 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసి ప్రజలకు చేరువలో వైద్యం అందించామని గుర్తుచేశారు.

# 'చేప ప్రసాదం' కోసం సిద్ధమవుతున్న హైదరాబాద్

**ప్రతి ఏటా ప్రతిష్ఠాత్మకంగా జరిగే మృగశిర కార్తె చేప ప్రసాదం కార్యక్రమం**

**ఆస్తమా, శ్వాసకోశ సమస్యలలో బాధ పడేవారికి ఔషధంగా చేప ప్రసాదం**

**ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్,** మే, 15 (సూర్యసేన ప్రతినిధి): హైదరాబాద్‌లో ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగే 'మృగశిర కార్తె చేప ప్రసాదం' పంపిణీకి రంగం సిద్ధమైంది. ఈ ఏడాది జూన్ 8వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్ ప్రియాంక, బత్తిన కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. దేశవ్యాప్తం గా లక్షలాది మంది ప్రజలు ఈ కార్యక్రమానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని మంత్రి పోలీసులను ఆదేశించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ మేనేజ్మెంట్, క్యూ లైన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దశాబ్దాలుగా బత్తిన గౌడ్ కుటుంబం ఈ చేప ప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేస్తోంది. ఉబ్బసం, ఇతర శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారికి ఇది గొప్ప ఉపశమనాన్ని ఇస్తుందని భక్తుల నమ్మకం. ఒక చిన్న



బతికున్న చేప పిల్ల నోటిలో మూలికా మిశ్రమాన్ని ఉంచి, దానిని రోగి చేత మింగిస్తారు. చేపలు తీసుకోని వారి కోసం బెల్లంతో కలిపిన ప్రత్యేక మూలికా మిశ్రమాన్ని అందిస్తారు.

# 2034 తరువాత జాతీయ రాజకీయాల్లోకి

**హైదరాబాద్, మే, 15 (సూర్యసేన ప్రతినిధి):** పేదల ఇళ్లు కూల్చుతుంటే నాకు బాధ వేస్తోందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైడ్రాతో హైదరాబాద్ బాగుపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. చెరువులు కబ్జా చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని, అక్కడ పేదలు ఉంటే వారిని ఆదుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయ న అన్నారు. చెరువును వీడం, అక్కడే ఉంటాం అంటే అడ్డుకున్నా కూల్చి వేయకతప్పదన్నారు. మూసీ సుందరీకరణ చేసి తీరుతామని సిఎం మరోసారి స్పష్టం చేశారు. మూసీ వెంట ఉన్న పేదలకు న్యాయం చేస్తామని ఆ యన చెప్పారు. తెలంగాణలో రియల్ ఎస్టేట్ పెరిగిందని, ఎక్కడ కూడా తగ్గలేదని సిఎం రేవంత్ వెల్లడించారు. రియల్ ఎస్టేట్ తగ్గిందని భ్రమల్లో బతికే వారు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగుందని కాగ్ రిపోర్ట్ సైతం స్పష్టం చేసిందని సిఎం అన్నారు. జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఒక మీడియా కాంక్లేవ్‌లో శుక్రవారం సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కొంతమంది ఏదో వారసత్వంగా పదవి వస్తుందని ఆశపడిన వాళ్లు ఆ పదవి రాకపోవడంతో తట్టుకోలేక పోతున్నారని సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఈగల్ ఫోర్స్ అని డ్రగ్స్ కంట్రోల్ కోసం పని చేస్తుంటే దాని కూడా వ్యతిరేకిస్తున్నారని సిఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. డ్రగ్స్‌కు బడి పిల్లలు కూడా బానిసలుగా మారుతున్నారని సిఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ తీసుకునే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని సిఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. డ్రగ్స్ కేసులో ఇన్‌వాల్ అయితే కాళ్లు విరగ్గొడుతామని ఆయన హెచ్చరించారు. వాటి నిర్మూలనకు ఈగల్ అనే స్పెషల్ ఫోర్స్ ను సైతం రంగంలోకి దింపినట్లు ఆయన పేర్కొన్నారు. 6, 7 తరగతుల పిల్లలు సైతం డ్రగ్స్ బారిన పడుతున్నారని సిఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబాల బాధ వింటుంటే పిచ్చెక్కుతోందని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు ఫాంహౌస్‌లో డ్రగ్స్, సారాబుడ్లతో పలువురు పట్టుబడుతున్న విషయాన్ని సిఎం గుర్తుచేశారు.

# ఇంటి దొంగే 'లీకు'వీరుడు

**న్యూఢిల్లీ/పుణే మే, 15 (సూర్యసేన ప్రతినిధి):** దేశంలో యువత భవిష్యత్తుతో ఆటటాడుకున్న నీట్ పేపర్ లీక్ ఉదంతంలో సి బిఐ కీలక ముందడుగు వేసింది. ఈ మొత్తం నీ ట్ పేపర్ లీక్ వ్యవహారానికి ప్రధాన సూత్రధా రి అని అనుమానిస్తున్న వ్యక్తిని పుణేలో అరెస్టు చేశా రు. పివి.కులకర్ణి అనే ఈ వ్యక్తి పుణేలో ప్రొఫెసర్‌గా ఉన్నాడు. లాతూరుకు చెందిన ఈ వ్య క్తి కెమిస్ట్రి సబ్జెక్ట్‌లో దిట్ట. చాలా సంవత్సరాలు గా ఈ ప్రొఫెసర్ నీట్ ప్రశ్నాపత్రాల కూర్పు కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. ఈ క్రమంలో నీట్ పేపర్స్‌పై పూర్తి పట్టు సాధించాడు. వివిధ ప్రాంతాలలో క్షుణ్ణంగా దర్యాప్తు వేగవంతం చే సిన సిబిఐ పుణేలోనే ఈ పత్రాల వెల్లడి, తరువాత అమ్మకాలు జోరుగా సాగిన విషయాన్ని ముందుగా గుర్తించారు. వెంటనే ప్రాథమిక వి చారణ జరిపారు. ఈ విధంగా కులకర్ణి ఈ విషయంలో కీలక సూత్రధారి అనే విషయం పసికట్టారు. పుణేలో ఆయన నివాసంలో పట్టుకున్నారు. విచారణకు తీసుకువెళ్లారని వెల్లడైంది. ప్రశ్నాపత్రాల గురించి ముందుగానే తెలిసే బాధ్యతలలో ఉండటంతో ఈ ప్రొఫెసర్ ఏకంగా తన నివాసంలోనే నిర్ణీత విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ క్లాసులు ఏర్పాటు చేసినట్లు వెల్లడైంది. నీట్‌లో రాబోయే ప్రశ్నలపై విద్యార్థులకు బోధించడం ద్వారా తన వ్యాపారం సాగించినట్లు గుర్తించారు.



# కంప్యూటర్ ద్వారా నీట్ పరీక్ష..!

న్యూఢిల్లీ మే, 15 (సూర్యసేన ప్రతినిధి): కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక ప్రకటన చేశారు. నీట్ యూజీ పరీక్షను వచ్చే ఏడాది నుంచి కంప్యూటర ఆధారిత పరీక్షగా నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్య విద్య ప్రవేశాల కోసం నీట్ యూజీ పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఢిల్లీలో మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఇవాళ మీడియాతో మాట్లాడారు. నీట్ రీ ఎగ్జామ్‌కు చెందిన అడ్మిట్ కార్డులు జూన్ 14వ తేదీ వరకు పంపనున్నట్లు చెప్పారు. మే 3వ తేదీన జరిగిన పరీక్షను రద్దు చేసిన నేపథ్యంలో మళ్లీ జూన్ 21వతేదీన పరీక్షను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఓ గెస్ పేపర్ వాట్సాప్‌లో వైరల్ కావడం..దాంట్లో ఉన్న వంద ప్రశ్నల వరకు రిపీట్ కావడం వల్ల.. కేంద్రం నీట్ పరీక్షను రద్దు చేసింది. పరీక్షల్లో అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం జీరో టాలరెన్స్‌తో ఉన్నట్లు తెలిపారు. ఇలాంటి పరిస్థితులను ఎదురుకావడం వల్లే రాధాకృష్ణన్ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వల్ల సవాళ్లు అధికం అయ్యాయని,అయినా విద్యార్థుల భవిష్యత్తుకు ఎటువంటి నష్టం జరగకుండా చూస్తామన్నారు. మే 3వ తేదీన జరిగిన పరీక్ష లీకైన అంశం గురించి సీబీఐ సమగ్రంగా దర్యాప్తు చేయనున్నట్లు ఆయన చెప్పారు. మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.




# బండి సంజయ్‌కి బిగ్ రిలీఫ్..!

# కోర్టు సంచలన ఉత్తర్వులు

**హైదరాబాద్,** మే, 15 (సూర్యసేన ప్రతినిధి): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న రాజకీయ ప్రచారానికి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు బ్రేక్ వేసింది. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం బండి సంజయ్ కుమార్ హైదరాబాద్‌లోని సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. తన కుమారుడిపై నమోదైన పోక్సో కేసుకు సంబంధిం చిన వ్యవహారంలో భవిష్యత్తులో మీడియా, సోషల్ మీడియా ప్లాట్‌ఫా మ్స్‌లో తన పేరు వాడకుండా నిలువరించాలని, అలాగే ఇప్పటివరకు తన పేరుతో సర్క్యులేట్ అయిన వీడియోలను తక్షణమే తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఆయన కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడిపై నమోదైన కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, కాబట్టి ఈ వివాదంలో తన పేరును ఎక్కడా ఉపయోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలని బండి సంజయ్ కోరారు.స్పందించిన కోర్టు.. 'బండి భగీరథ్ కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్ లక్ష్యంగా కొనసాగిస్తున్న దుష్ప్రచారాన్ని వెంటనే ఆపేయండి. ఇప్పటి వరకు బండి సంజయ్‌ను టార్గెట్ చేస్తూ ప్రసారం చేసిన వీడియో క్లిప్పింగులను, పత్రికా క్లిప్పింగులను, డిజిటల్ కంటెంట్, వాల్ పోస్టర్లను తొలగించండి. ఈనెల 26లోపు ఆయా వీడియో క్లిప్పింగులను, డిజిటల్, పత్రికా కథనాలను, పోస్టర్లను తొలగించకపోతే చర్యలు తప్పవని



హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై బండి సంజయ్ ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించింది. కాగా, బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. ఒక మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని రక్షించాలని ఐఎన్‌టీయూసీ డిమాండ్.....



– 'వీజీ గ్రామ్' చట్టం రద్దు చేయాలని నినాదాలు

**హుజూర్‌నగర్ ప్రతినిధి, మే 15 (సూర్య సేన) :** జాతీయ స్థాయిలో ఐఎన్‌టీయూసీ, సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల పిలుపుమేరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హుజూర్‌నగర్ మండలంలోని శ్రీనివాసపురం, దొంగలుదిబ్బ, గోపాలపురం గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ అగ్రికల్చర్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అనుబంధ రాజీవ్ గాంధీ అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి, యూనియన్ అధ్యక్షుడు ఎరగాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ 2005లో యూపీఏ ప్రభుత్వం సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నాయకత్వంలో గ్రామీణ ప్రజల వలసలను అరికట్టే ఉద్దేశంతో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఆ పథకం ద్వారా పేదలు, చిన్నకారు రైతులకు ఉపాధి లభించిందని తెలిపారు.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ తగ్గించడం, పని దినాలను కుదించడం, మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలు చేయడం ఖండనీయమన్నారు. వెంటనే ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ పథకాన్ని పునరుద్ధరించాలని, రోజువారీ కూలీని రూ.700లకు పెంచాలని, 200 రోజుల పనిదినాలు కల్పించాలని, సాంకేతిక ముఖ గుర్తింపు విధానాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.

కార్యక్రమంలో నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య, ప్రధాన కార్యదర్శి గుంటుక కరుణాకర్ రెడ్డి, బ్లాక్ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సలిగంటి జానయ్య, నాయకులు చింతకాయల రాము, బాలసైదులు, చంద్రకళ, రవి తదితరులు పాల్గొన్నారు.


# నమ్మించి తీసుకెళ్లి ఆటో డ్రైవర్ హత్య, నలుగురికి యావజ్జీవ కారాగార శిక్ష

– హుజూర్‌నగర్ రెండో అదనపు జిల్లా న్యాయస్థానం తీర్పు

**హుజూర్‌నగర్ ప్రతినిధి, మే 15 (సూర్య సేన) :** ప్రేమ వ్యవహారాన్ని కారణంగా చేసుకుని ఓ ఆటో డ్రైవర్‌ను నమ్మించి తీసుకెళ్లి దారుణంగా హత్య చేసిన నలుగురు నిందితులకు హుజూర్‌నగర్ రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ పి.శివరామ్ ప్రసాద్ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పు చెప్పారు. అలాగే ఒక్కొక్కరు రూ.1,000 జరిమానా చెల్లించాలని, చెల్లించని పక్షంలో 15 రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామానికి చెందిన చార్ల వెంకటేశ్వర్లు ఆటో డ్రైవర్‌గా జీవనం సాగించేవాడు. అదే గ్రామానికి చెందిన ఓ యువతితో అతనికి సన్నిహిత సంబంధాలు ఉండేవి. ఇదే యువతితో ముందుగా ప్రేమలో ఉన్న రెడపంగు కోటేశ్వరరావు ఆమెను వివాహం చేసుకోవాలని భావించాడు. హైదరాబాద్‌లో కంప్యూటర్ శిక్షణకు వెళ్లి తిరిగి వచ్చిన అనంతరం యువతి వెంకటేశ్వర్లుతో సన్నిహితంగా ఉంటున్న విషయం తెలుసుకుని కోటేశ్వరరావు ఆగ్రహానికి గురయ్యాడు. దీంతో తన స్నేహితులు రెడపంగు శ్రీహరి, పెరిమి మహేష్, కొత్తపల్లి నాగసైదులతో కలిసి వెంకటేశ్వర్లును హత్య చేయాలని పథకం రచించాడు. 2016 ఏప్రిల్ 15న సాయంత్రం వెంకటేశ్వర్లు ఇంటి వద్ద ఉండగా శ్రీహరి ఫోన్ చేసి మేళ్లచెరువుకు ఫ్రిజ్ తీసుకురావడానికి ఆటో కావాలని కోరాడు. దీనికి అంగీకరించిన వెంకటేశ్వర్లు ఆటోలో శ్రీహరితో కలిసి మేళ్లచెరువుకు బయలుదేరాడు. ముందస్తు ప్రణాళిక ప్రకారం శ్రీహరి మత్తుమాత్రలు కలిపిన కూల్‌డ్రింక్‌ను వెంకటేశ్వర్లుకు ఇచ్చాడు. ఇదే సమయంలో కోటేశ్వరరావు, మహేష్, నాగసైదులు మోటార్‌సైకిల్‌పై ఆటోను వెంబడించారు. తిరుగు ప్రయాణంలో రేవూరు గ్రామ శివారులో వాంతి వస్తోందని చెప్పి ఆటోను ఆపించారు. మత్తులో ఉన్న వెంకటేశ్వర్లును బలవంతంగా ఎన్నెస్పీ కాల్వ వద్దకు తీసుకెళ్లి రాళ్లతో దాడి చేసి, అనంతరం తాడుతో గొంతు బిగించి హత్య చేశారు. తర్వాత శవాన్ని ఆటోలో తీసుకెళ్లి భీమా సిమెంట్ క్వారీ వద్ద పడేసి పరారయ్యారు.

మరుసటి రోజు ఉదయం రైతులు క్వారీ వద్ద ఆటో, యువకుడి మృతదేహాన్ని గుర్తించి సమాచారం ఇవ్వగా, మృతుడు తన కుమారుడేనని వెంకటేశ్వర్లు తండ్రి లక్ష్మీపతి నిర్ధారించి మేళ్లచెరువు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపి నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. అప్పటి కోదాడ రూరల్ సీఐ రవి ఛార్జిషీట్ దాఖలు చేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం నిందితులపై అభియోగాలు రుజువుకావడంతో కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బ కోటిరెడ్డి వాదించగా, లైజన్ అధికారులు ఆరుట్ల వెంకన్న, శ్రీకాంత్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంలో సహకరించారు.

# భూదాన్ భూమిలో ఇనుప ఖనిజం...







**– తవ్వితీసేందుకు ఎగబడుతున్న జనం.**
**– దొరికిన ఇనుమును అక్కడే తూకం**
**– రోజుకి రూ.5వేల నుండి రూ.10వేల ఆదాయం.**
**– ఓ కుటుంబం వారంలో రూ.2.5లక్షలు సంపాదించినట్లు జోరుగా ప్రచారం.**
**– క్వింటా పాత ఇనుము ధర రూ.3000**
**– 100 ఎకరాల భూదాన్ భూములను డస్ట్ బిన్ మార్చిన మైహోమ్.**
**– మేళ్లచెరువులో ఉచిత ఇనుము కోసం ఎగబడుతున్న జనాలు.**

**హుజూర్నగర్ ప్రతినిధి, మే 15 (సూర్య సేన) :** హైవే మీద కోళ్ల లారీ బోల్తా పడితే, కోళ్ల కోసం ఎగబడ్డట్టుగా జనాలు ఇక్కడ ఇనుము కోసం ఎగబడుతున్నారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా కుటుంబం మొత్తం భూదాన్ భూముల్లో ఉన్న ఖనిజం కోసం, తవ్వి తవ్వి ఇనుమును వెలికి తీస్తున్నారు. వెలికి తీసిన ఇనుమును అక్కడే అమ్ముకుని రోజుకి రూ.10వేలు సంపాదిస్తున్నారు. అవును నిజమే ఇదంతా సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు గ్రామపరిధిలోని భూదాన్ భూముల్లో గత వారం రోజులుగా జరుగుతుంది.సుమారు 100మంది నిత్యం ఇనుమును వెలికి తీసి విక్రయిస్తున్నారు.

**– 100 ఎకరాల భూదాన్ భూములను డస్ట్ బీన్ మార్చిన మైహోమ్**

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్ర పరిధిలోని సర్వే నెంబర్ 1057 లో 150 ఎకరాల భూదాన్ భూమి ఉంది. ఈ భూమిలో 113 ఎకరాలు మైహోమ్ సిమెంట్ సంస్థ ఆక్రమించి ఈ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసింది. కోర్టు కేసులు పేరిట కోర్టులో కేసు దాఖలా చేసి గత 20 సంవత్సరాలుగా అక్రమంగా ఈ భూమిని వినియోగిస్తుంది.

2006లో తేజ పవర్ ప్లాంట్, 2010లో గ్రీన్ బెల్ట్ ఏరియా, 2020లో యూనిట్--4 ఫ్యాబ్రికేషన్ యాడ్, 2026లో డస్ట్ బిన్ మార్చి ఈ భూములను వినియోగిస్తుంది. గడచిన ఐదేళ్లుగా ఈ వందఎకరాల్లో రూ.1500 కోట్ల సిమెంట్ పరిశ్రమ నిర్మాణానికి సంబంధించిన ముడి సరుకును ఇక్కడ నిల్వ ఉంచింది. ప్రస్తుతం ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావడంతో, ప్రాజెక్టు వద్ద మిగిలిన వేస్ట్ మెటీరియల్ ఈ భూమిలో డంప్ చేసింది. ఈ డంప్ లో ఎక్కువ మొత్తంలో ఇనుము,నిర్మాణ సామాగ్రి ఉన్నాయి. మైహోమ్ వేస్ట్ మెటీరియల్ ఖనిజం వెలుగుతీతదారులకు ఆదాయంగా మారింది. భూముల్లో తవ్వకాలు జరిపి మరి ఇనుమును వెలికి తీస్తున్నారు.

**– దొంగతనం కేసు పెట్టిన మైహోమ్**

వారం రోజుల క్రితం ఇక్కడ ఇనుము వెలికి తీస్తున్న పబ్లిక్ పై మైహోమ్ సిమెంట్ సంస్థ సెక్యూరిటీ సిబ్బంది పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఆటోలో ఇనుము వేసుకొని వెళ్తున్న కొంతమందిని పట్టుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. వీరిపై దొంగతనం కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఆ భూమి మీదేనని, ఆ ఇనుము మీదేనని లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని కోరడంతో మైహోమ్ సిమెంట్ యాజమాన్యం మరల పోలీస్ స్టేషన్ వైపు రాలేదని సమాచారం.గత శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఇనుము దొంగతనం నిందితులను పోలీస్ స్టేషన్లో ఉంచి సాయంత్రం పంపించినట్లు తెలిసింది. ముందు ఇనుము దొంగతనం చేసిన వారిని పక్కన పెట్టి, భూమిని దొంగతనం చేసిన వారిపై పోలీసులు కేసులు పెడతాం అనడంతో కేసు పెట్టడానికి వచ్చిన భూదొంగలు పరారైనట్లు సమాచారం.

**– ఫ్రీ ఇనుము కోసం ఎగబడుతున్న జనం**

ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఖాళీగా ఉన్న ఈ భూదాన్ భూముల్లో మైహోమ్ సిమెంట్ సంస్థ వేస్ట్ మెటీరియల్ డంప్ చేసింది. ఈ వేస్ట్ డంపులో ఇనుప ఖనిజం నిల్వలు ఉండటంతో గత వారం రోజులుగా జనం డంప్ నుండి ఇనుమును వెలికి తీసేపనిలో పడ్డారు. రోజుకి 2 క్వింటాల నుండి 5 క్వింటాల వరకు ఇనుము వెలికి తీస్తున్నారు. వెలికి తీసిన ఇనుమును పాత సామాన్ల కొనుగోలుదారులకు విక్రయించి రోజుకి రూ.5000 నుండి రూ.10000 వరకు డబ్బును సంపాదిస్తున్నారు. కింటా పాత ఇనుము ధర రూ.3000 నుండి 5వేల వరకు ధర పలుకుతుంది. దీంతో కొంతమంది ఇనుము కొనుగోలుదారులు ఏకంగా అక్కడే తూకాలు పెట్టి ఇనుము కొనుగోలు చేస్తున్నారు. జనాలు సైతం మల్ల దొరకదు అన్నట్లుగా రాత్రింబవళ్లు ఇనుమును వెలికి తీసే పనిలోపడ్డారు. గత వారం రోజులుగా వెలికితీసిన ఇనుమును అమ్ముకొని ఒక కుటుంబం రూ.2.5లక్షల డబ్బు సంపాదించినట్లు గ్రామంలో జోరుగా ప్రచారం జరుగుతుంది.

# వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన...



రంగారెడ్డి, మే 15 (సూర్య సేన): 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వనస్థలిపురం శాఖ ఎన్జీవోస్ కాలనీ గ్రంథాలయ భవనంలో విద్యా వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శనను శుక్రవారం నాడు ప్రారంభించారు. హైదరాబాద్ సిటీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ఏ సాయికుమార్, వైస్ ప్రెసిడెంట్ వి ఆంజనేయులు ,కార్యదర్శి ఎం పి ఎన్ వర్ధిని, ట్రెజరర్ ఓం ప్రకాష్ డైరెక్టర్ పంపన వెంకటేశ్వరరావు జిల్లా పరిషత్ హై స్కూల్ తరఫున సురేందర్ రెడ్డి, వీరప్ప ,పద్మ ,లైబ్రరీ పాలకురాలు లైబ్రరీ సహాయ పాలకులు నరసింహ సిహెచ్ విఆర్కే మూర్తి, సీతారామ శర్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పుస్తక ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేశారని సిహెచ్ విఆర్కే మూర్తి తెలిపారు.

లి ప్రతిరోజు గ్రంథాలయానికి వస్తున్న వెంకటరెడ్డికి సన్మానం

ప్రతిరోజు తూచా తప్పకుండా గ్రంథాలయానికి వస్తున్న ఐ వెంకటరెడ్డి రీడర్ను ముఖ్య అతిధుల చేతుల మీదగా సన్మానించడం జరిగింది ఈ విధంగా ప్రతిరోజు లైబ్రరీకి వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకునే వారిని ప్రోత్సహించాలి అనే కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని సన్మాన గ్రహీత వెంకట్రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ప్రెసిడెంట్ హైదరాబాద్ సిటీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ సాయికుమార్ మాట్లాడుతూ దొంగల చేతికి దొరకనిది దానం చేసిన తరగనిది ఎక్కడికి వెళ్లినా డబ్బు కంటే ఎక్కువగా కాపాడేది గ్రంథాలయం అందించే చదువు మరియు పుస్తక జ్ఞానం అని తెలుపుతూ ఈ కార్యక్రమంలో ఎంతో విజ్ఞానం అంతమైందని విద్యార్థులకు ఎంతో అవసరమని తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు సొసైటీ సభ్యులకు వనస్థలిపురం శాఖ గ్రంథాలయం ఇన్చార్జి పద్మ ధన్యవాదాలు తెలిపారు కాలనీలో నిర్వహిస్తున్న ఈ గ్రంథాలయానికి అందరికి సహాయ సహకారాలు అవసరమని ఈ లైబ్రరీ ఇక ముందు రంగారెడ్డి జిల్లాలో బి.ఎన్.రెడ్డి డివిజన్లో ప్రముఖ లైబ్రరీగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

# నేడు శని అమావాస్య జయంతి సందర్భంగా విశేష అన్నదానం



**– జిల్లెలగూడఅయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో..**
**– ప్రముఖప్రవచనకర్త, పురోహితులు వేముల రాజేశ్వర రావు**

**రంగారెడ్డి, మే 15 (సూర్య సేన) :** ఈనెల 16వ తేదీ శనివారం శని అమావాస్య శని జయంతి సందర్భంగా, జిల్లెల్ల గూడ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి దేవాలయం, గోశాల సమీపంలో విశేష అన్నదాన వితరణ జరుగుతుందని ప్రముఖ ప్రవచన కర్తపురోహితులు వేముల రాజేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేస్తూ విశేషంగా గోశాల నిర్వహిస్తున్న తమకు ఎవరైనా గోవులను దానంఇవ్వవచ్చని దానంతీసుకోవచ్చునని అన్నారు గోదానం చేయండి భగవంతుడి ఆశీస్సులు కరుణాకటాక్షాలను పొందాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఆయన ఆకాంక్షించారు.

**– గో గ్రాసం, అన్నవితరణకు ఓదాన్యత చాటుకోండి**

ఈ కలియుగంలో గో గ్రాసం, అన్నదాన వితరణకు ఓదాన్యులు ముందుకు రావాలని తమ వధాన్యతనుచాటుకోవాలని, వేముల రాజేశ్వరరావు ఆశించారు.

గో గ్రాసం అన్నవితరణకు, కూరగాయలు, బియ్యం ఇతర సామాగ్రి అందజేసి భగవంతుడి ఆశీస్సులతో పాటు సమస్త శుభాలు పొందాలని బ్రహ్మశ్రీ వేముల రాజేశ్వరరావు ఆకాంక్షించారు. గో గ్రాసం అన్న వితరణకువిరాళాలు అందజేసే వారు 9959361019 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

# ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**రంగారెడ్డి, మే 15 (సూర్య సేన) :** వనస్థలిపురం భక్త సమాజం వారు మానవసేవేమాధవసేవ అనే ఆధ్యాత్మిక భావనతో వైశాఖ మాసంలో నిర్వహించే ఉచిత మజ్జిగ పంపిణీ సేవ శుక్రవారం ఎస్ఎస్ఆర్చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిత్రాలేఅవుట్ ఎంట్రెన్స్ గేట్ వద్ద లయన్ శ్రీ ఎస్ రామచంద్ర రావు వివాహ వార్షికోత్సవ సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ వారి సహాయ సహకారాలతో చిత్రలేఅవుట్ కాలనీ అసోసియేషన్ సభ్యులు సహాయంతో ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ప్రారంభం అయ్యింది చిత్రా లేఅవుట్ కాలనీ అధ్యక్షులు నగేష్ ,లయన్ రామచంద్రరావు కుటుంబ సభ్యుల చేతల మీదగా ఇవాళ ఈ కార్యక్రమం జరిగింది. ఈరోజు జరిగిన కార్యక్రమంలో ఎస్ రామచంద్రరావు దంపతులకు వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఘన సత్కారం చిత్రాలేఔట్ కాలనీ సభ్యులు వనస్థలిపురం భక్త సమాజం సభ్యులు అభినందనలతో జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా లయన్స్ క్లబ్ తరఫున కిషోర్ షాదుమరియు లయన్ ఎస్ రామచంద్రరావు,

చిత్రా లేఅవుట్ తరఫున అధ్యక్షులు నగేష్ ప్రభాకర్ డాక్టర్ అంజయ్య పాల్గొన్నారు భక్త సమాజం తరఫున శ్రీ కె ఎస్ ఆర్ ఆంజనేయులు రవి శర్మ, సీతారామ శర్మ పాల్గొని కార్యక్రమాన్ని వైశాఖమాసంలో విజయవంతం చేయడం జరిగింది. ఇదే వేదిక ద్వారా తెలంగాణ శరీర అవయవ దాతల సంఘం వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని శరీర అవయవాలు దానం చేయాలని దాని వల్ల సమాజంలో మనం మరణించిన కానీ మన వల్ల కొంతమందికి జీవితాన్ని ప్రసాదించిన వాళ్ళం అవుతామని అన్నిదానాల్లోకెల్లా అవయవ దానం ఎంతో గొప్పదని దానివల్ల ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ సంఘం తరఫున లయన్ డాక్టర్ కెకాటగడ్డ భారతి, గురు ప్రకాష్, డాక్టర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అన్ని సంఘాల వారికి సహకరించిన వారికి చిత్రా లేఅవుట్అధ్యక్షులకు కాలనీ సభ్యులకు పాల్గొన్న వారికి వనస్థలిపురం భక్త సమాజం సభ్యులు సిహెచ్ ఆర్ కె మూర్తి ధన్యవాదాలు తెలిపారు.

# నూతన ఎస్ఐ నరేష్‌కు బీజేపీ నేతల సత్కారం...



– పట్టణ సమస్యలపై వినతి

**హుజూర్‌నగర్ ప్రతినిధి, మే 15 (సూర్యసేన) :** హుజూర్‌నగర్ పట్టణానికి నూతనంగా నియమితులైన ఎస్ఐ చలికంటి నరేష్‌ను భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ పట్టణంలో నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చర్యలు చేపట్టాలని, రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంతో పాటు పలు కాలనీల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, ఉపాధ్యక్షుడు పైడిమర్రి విజయ్, పట్టణ కార్యదర్శులు గుగులోతు రవి, రాళ్లబండి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 7 ను రద్దు చేయాలి...



**– బీసీ విద్యార్థి సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు సుమన్**

**సూర్యాపేట టౌన్, మే 15 (సూర్య సేన) :** జీవో నెంబర్ 7 ను రద్దు చేయాలని బీసీ విద్యార్థి సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రాజబోయిన సుమన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్థానిక సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుమన్ మాట్లాడుతూ జీవో నెంబర్ 7

విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్నారు. విద్యార్థుల పెండింగ్ లో ఉన్న 10 వేల కోట్ల ఫీజ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న కళాశాల యజమాన్యాలు తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని అన్నారు లేని పక్షంలో ఆర్ కృష్ణ నాయకత్వంలో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు త్వరలో హైదరాబాద్ నడిబొడ్డున విద్యార్థి సింహ గర్జన నిర్వహిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తాళ్లూరి అభి మునగాల రిషి గణేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి






**– రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య**

**– తూర్పు తెలంగాణా జిల్లాల స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు**

**సూర్యాపేట, మే 15 (సూర్య సేన) :** స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. సూర్యాపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శుక్రవారం తూర్పు తెలంగాణా ప్రాంతీయ స్థానిక సంస్థల సదస్సు నిర్వహించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని దేవి, సభ్యురాలు సుజానా యాదవ్, సభ్యుడు ఎస్.సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తమతమ జిల్లాలలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. నగర పాలక సంస్థలు, మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. ఇటీవలే కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, మేయర్లు, చైర్ పర్సన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, స్థానిక సంస్థల బలోపేతంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా స్థానికంగా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై ప్రజాప్రతినిధులు, అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సదస్సులో

**– గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌లి**

జిల్లాలోని గ్రామాలను, మున్సిపాలిటీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ స్థాయి నుంచి అభివృద్ధి జరిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లని



కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ స్వరాజ్యం రావడమే అసలైన లక్ష్యమని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి ప్రతి గ్రామం, మున్సిపాలిటీని ఒక మోడల్‌గా తీర్చిదిద్దాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయడం ద్వారా గ్రామాలు బలోపేతం అవుతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా స్థానికంగా ఆదాయం పెరిగేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

అభివృద్ధి పనులకు నిధులు అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పన్నులు కట్టేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేసి గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజల సమస్యల పరిష్కారమే పరమావధిగా యంత్రాంగం పనిచేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నగర మేయర్లు, ఛైర్పర్సన్ లు, ఎక్స్ ఎం.పి.టి.సి.లు, ఎక్స్ జడ్.పి.టి.సి లు సర్పంచులు, మునిసిపల్ కమీషనర్ లు, డిపిఓ లు, ఎంపిడిఓ లు, ఎన్జిఓస్, సూర్యాపేట అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, నల్గొండ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,సూర్యాపేట జెడ్పీ సీ.ఈ.ఓ డి. శిరీష, నల్గొండ జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీపీఓ యాదగిరి, డిఎంహెచ్వో వెంకటరమణ డీఎల్పీఓలు, ఎంపీఓలు, ఎంఈఓ లు గ్రామపంచాయతి కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఈనెల 18న రాష్ట్రవ్యాప్తంగా అధికారులు మాక్ డ్రీల్ కు సిద్ధంగా ఉండాలి






**నల్గొండ, మే 15 (సూర్య సేన) :** వరదలు, అడవి మంటలు (చిచ్చు) మరియు పారిశ్రామిక ప్రమాదాల సమయంలో అత్యవసర ప్రతిస్పందన, వ్యవస్థలను బలోపేతం చేయడం మరియు సంసిద్ధతను అంచనా వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త మాక్ డ్రిల్ కు జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ ఆదేశించారు. వరదలు, అడవి మంటలు మరియు పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎదుర్కొనే సంసిద్ధత పై ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ నున్న మాక్ డ్రిల్స్ (నమూనా విన్యాసాలు) నిర్వహణ పై శుక్రవారం రాష్ట్ర విపత్తుల నిర్వహణ సెక్రటరీ డి. హరిచందన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో కలిసి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాక్ డ్రిల్ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షిస్తూ నల్గొండ జిల్లా ప్రమాదాల మాక్ డ్రిల్ కు ఎంపికైందని, ఈనెల 18న నిర్వహించే మాక్ డ్రిల్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చెప్పారు. కాగా ఈ విన్యాసాల సమయంలో సమర్థవంతమైన సమన్వయం, సకాలంలో స్పందన ఉండేలా అన్ని శాఖలు, జిల్లా యంత్రాంగాలు పని చేయవలసిన అవసరం ఉంటుంది. ?వివిధ శాఖలు మరియు అత్యవసర సేవల సంస్థలు విపత్తులను ఎంతవరకు ఎదుర్కోగలవో పరీక్షించడానికి ఈ మాక్ డ్రిల్స్ నిర్వహించబడతాయి. ఫైర్ సర్వీసెస్ డి.జి. విక్రమ్ సింగ్ మాన్ , ?ఎన్ డి ఎం ఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బెహ్ల్ (రిటైర్డ్), జిల్లా నుండి అడిషనల్ ఎస్పీ రమేష్, జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సందేశ్, ఇతర అధికారులు హాజరయ్యారు.

---

# ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు

**– నిబంధనలు పాటించని నిర్వాహకులకు ఆహార భద్రత అధికారుల హెచ్చరిక**

**నల్గొండ టౌన్, మే 15 (సూర్య సేన) :** నల్లగొండ జిల్లాలో వేసవి కాలంలో ఐస్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, జిల్లా ఆహార భద్రత అధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్లలో పరిశుభ్రత, శానిటరీ పరిస్థితులు, ఆహార భద్రత ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. తనిఖీల్లో పలు యూనిట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం--2006 ప్రకారం అవసరమైన ఆహార లైసెన్స్ లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఐస్‌ను నేరుగా ఆహార పదార్థంగా ఉపయోగించకపోయినా, చేపలు, పండ్లు, మాంసం వంటి ఆహార పదార్థాలతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉండేందున ఆహార భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులుచెప్పారు. అలాగే “బాహ్య వినియోగం కోసం మాత్రమే” అనే బోర్డులు ప్రదర్శించకపోవడం, ఆర్వో ప్లాంట్లలో యూవీ ట్రీట్‌మెంట్ వ్యవస్థ లేకపోవడం, ఆర్వో నీటి నిర్వహణ రిజిస్టర్లు, ఐస్ సరఫరా వివరాలు, ఉత్పత్తి రికార్డులు నిర్వహించకపోవడం గుర్తించారు. నీటి నాణ్యత పరీక్ష నివేదికలు, మైక్రోబయోలాజికల్ టెస్ట్ రిపోర్టులు కూడా చూపించలేకపోయినట్లు తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం--2006 ప్రకారం నిర్దిష్ట కాల వ్యవధిలో మైక్రోబయోలాజికల్ పరీక్షలు నిర్వహించడం తప్పనిసరి అని అధికారులు సూచించారు. ఐస్ బార్‌ల లోడింగ్ ప్రాంతాల్లో ఎలివేటెడ్ ప్లాట్‌ఫారమ్‌లు లేకపోవడం వల్ల కలుషితమయ్యే అవకాశం ఉందని అధికారులు సూచించారు. యూనిట్ నిర్వాహకులకు పరిశుభ్రత ప్రమాణాలు పాటించడం, నిబంధనల ప్రకారం లైసెన్సులు పొందడం, అవసరమైన రికార్డులు నిర్వహించడం పై ఆహార భద్రత అధికారి అవగాహన కల్పించారు. భవిష్యత్తులో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదే సందర్భంగా ప్రకాశం బజార్‌లోని సఫా చికెన్ సెంటర్ నుండి ఈచూరి గార్డెన్ ఫంక్షన్ హాల్‌కు ఎలాంటి పత్రాలు లేకుండా ఆటోలో తరలిస్తున్న సుమారు 200 కిలోల చికెన్‌ను అధికారులు అడ్డుకుని తనిఖీ చేశారు. అనంతరం అది ఫంక్షన్ హాల్‌కు తరలిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో నిర్వాహకులకు అవగాహన కల్పించి వదిలివేశారు. ఇకముందు ఫుడ్ లైసెన్స్ మరియు సంబంధిత పత్రాలతోనే మాంసం రవాణా చేయాలని సూచించారు.

---

# ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఒక్కరు రెడ్ క్రాస్ లో సభ్యులుగా చేరాలి...

**నల్గొండ టౌన్, మే 15 (సూర్య సేన) :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు శివ్ ప్రతాప్ శుక్లా ఆదేశం మేరకు మెంబర్షిప్ డ్రైవ్ శుక్రవారం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా వారి కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రెడ్ క్రాస్ వైస్ ప్రెసిడెంట్ జె. శ్రీనివాస్ చేతుల మీదుగా వారి కార్యాలయం ప్రారంభించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 15 నుండి జూన్ 15 వరకు జిల్లా లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఒక్కరు రెడ్ క్రాస్ లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సమాజంలో సేవ భావం కలిగిన ప్రతి ఒక్కరు సభ్యులుగా చేరవచ్చునని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మెంబర్షిప్ డ్రైవ్ ఇన్చార్జి నోడల్ ఆఫీసర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ పి అరుణ




జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ పద్మజ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ గోలి అమరేందర్ రెడ్డి జిల్లా రెడ్ క్రాస్ ట్రెజరర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి యూత్ వాలంటీర్ నేతి విప్లవ కుమార్ సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

---

# జనగణన--2027లో ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా పాల్గొనాలి -- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ....

**– కుటుంబ వివరాల పేరుతో సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పి..**



**నల్గొండ టౌన్, మే 15 (సూర్య సేన) :** భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జనగణన--2027 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజలకు పిలుపునిచ్చారు. జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలక ఆధారమని, భవిష్యత్ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల ప్రణాళిక రూపకల్పనలో జనగణన గణాంకాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన సమగ్ర సమాచారం జనగణన ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్వయంగా జనగణన స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రజలు కూడా ఎన్యూమరేటర్లకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ప్రభుత్వ అధికారులుగా గుర్తింపు కార్డులతో వచ్చే ఎన్యూమరేటర్లకు సరైన సమాచారాన్ని అందించి జనగణన విజయవంతానికి తోడ్పడాలని కోరారు. ప్రజలు అందించే వ్యక్తిగత సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని, ఆ వివరాలను ఇతర ప్రయోజనాల కోసం వినియోగించడం జరగదని స్పష్టం చేశారు. ఎటువంటి సందేహాలు లేకుండా నిజమైన సమాచారాన్ని నమోదు చేయాలని కోరారు. తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల ప్రభుత్వ ప్రణాళికల అమలుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని తెలిపారు.

అలాగే జనగణన పేరుతో మోసాలకు పాల్పడే సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇంటి వద్దకు వచ్చే అధికారిక ఎన్యూమరేటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం వివరాలు, ఓటీపీలు లేదా పాస్‌వర్డ్‌లు అడగరని తెలిపారు. అలాంటి వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇంటికి సంబంధించిన వసతులు, కుటుంబ సభ్యుల సంఖ్య, విద్య, ఉపాధి, తాగునీటి సదుపాయం, గృహ పరిస్థితులు వంటి సాధారణ సమాచారాన్ని మాత్రమే వెల్లడించాలని సూచించారు. జనగణన పేరుతో ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు పంపుతూ వ్యక్తిగత సమాచారం లేదా బ్యాంక్ వివరాలు అడిగే మోసగాళ్లను నమ్మవద్దని హెచ్చరించారు.

అనుమానాస్పద వ్యక్తులు లేదా మోసపూరిత కాల్స్ ఎదురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం ఇవ్వాలని సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని, సరైన సమాచారం అందించడం ద్వారా సమగ్ర గణాంకాలు సిద్ధమై దేశ అభివృద్ధికి దోహదపడుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా సహకరించి జనగణన--2027ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు ఏం.డి ఉస్మాన్, మారోజు మల్లిక్, తదితరులు పాల్గొన్నారు.

---

# వేగవంతంగా ధాన్యం సేకరణ





**– జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట / నూతనకల్, మే 15 (సూర్య సేన) :** ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమిస్తూ, ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆత్మకూరు (ఎస్), నూతనకల్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరియు స్థానిక రైస్ మిల్లులను సందర్శించి, కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ప్రధానంగా ఎదురవుతున్న లారీల కొరత, హమాలీల ఇబ్బందులు మరియు అన్‌లోడింగ్ సమస్యలను గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు లారీల కొరత లేకుండా రవాణా శాఖ మరియు పోలీస్ అధికారుల సమన్వయంతో అన్ని రకాల వాహనాలను ధాన్యం సేకరణకు మళ్లిస్తున్నా మన్నారు. రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ఆలస్యం కాకుండా ఉండేందుకు ప్రతి మిల్లుకు ఒక ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌ను నియమించామనీ తెలిపారు. ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసి అన్ లోడింగ్ వేగవంతం చేస్తున్నామని చెప్పారు. మండల స్థాయిలో కొనుగోళ్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు మండల ప్రొక్యూర్మెంట్ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ, సివిల్ సప్లై మరియు పోలీస్ శాఖలు సమన్వయం చేసుకుంటూ ధాన్యం సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కోఆర్డినేటర్లు క్షేత్రస్థాయిలో పని చేస్తున్నారని పేర్కొన్నారు.

అకాల వర్షాల దృష్ట్యా అలర్ట్ మెకానిజం సిద్ధం చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఒకవేళ అకాల వర్షాల వల్ల ధాన్యం తడిస్తే, రైతులు ఆందోళన చెందవద్దని అటువంటి ధాన్యాన్ని వెంటనే గుర్తించి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట ఆత్మకూర్ ఎస్ తాసిల్దార్ హమీసింగ్, నూతనకల్ తాసిల్దార్ శ్రీనివాసరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

శనివారం, మే 16, 2026


# బంగారం, వెండి ధరలు

## ఎందుకు తగ్గుతున్నాయి? ఎందుకు పెరుగుతున్నాయి..?

బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్న తరువాత ఒక్కసారిగా పతనం మొదలైంది. ఆ పతనం ఇంకా కొనసాగుతోంది.ప్రపంచ సంక్షోభం కారణంగా గత సంవత్సరం రికార్డు స్థాయిలను తాకినప్పటికీ, గత మూడు, నాలుగు రోజులుగా బంగారం, వెండి ధరలు గణనీయంగా తగ్గాయి. తత్ఫలితంగా, ఈ తగ్గుదల సమయంలో బంగారం, వెండిని కొనడం మంచిదేనా లేదా ధరలు మరింత తగ్గే వరకు వేచి ఉ ండటం మంచిదా అని పెట్టుబడిదారులు ఆలోచిస్తున్నారు. నిజానికి, ఈ వారం రికార్డు గరిష్టాలను చేరుకున్న తర్వాత బులియన్ మార్కెట్లో గణనీయమైన తగ్గుదల డాలర్ బలోపేతం కావడం, అమెరికా ద్రవ్య విధానంపై పెరుగుతున్న అంచనాల కారణంగా నమ్ముతారు. అంతర్జాతీయంగా ఏర్పడిన అస్థిర పరిస్థితుల మధ్య బంగారంలో పెట్టుబడి పెట్టడం సురక్షితంగా భావించడంతో జనవరిలో పుత్తడి ధరలు కొత్త రికార్డులను తాకాయి.అయితే, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ చీఫ్‌గా సెంట్రల్ బ్యాంక్ మాజీ గవర్నర్ కెవిన్ వార్ష్ పేరు ప్రతిపాదించిన తరువాత మార్కెట్లలో లోహాల ధరలు శుక్రవారం పతనం కావడం ప్రారంభమైంది. వార్ష్ పేరును ఫైనాన్షియల్ మార్కెట్లు స్వాగతించాయి. శుక్రవారం అనేక దేశాల కరెన్సీలతో పోల్చినప్పుడు డాలర్ విలువ 1 శాతం పెరిగింది.డాలర్ పుంజుకోవడంతో, 1983 తర్వాత బంగారం ధరల్లో ఒకే రోజు ఈ స్థాయిలో భారీ పతనం నమోదైంది. బంగారం ధర 9 శాతం, వెండి ధర 27శాతం పడిపోయింది.బంగారం, వెండి ధరలు తగ్గడానికి ప్రధాన కారణం ట్రంప్ పరిపాలన అమెరికా ఫెడరల్ రిజర్వ్ అధిపతిగా కెవిన్ వార్ష్‌ను నామినేట్ చేస్తుందనే ఊహాగానాలు పెరుగుతున్నాయి. ఇది వడ్డీ రేటు తగ్గింపు అంచనాలను పెంచింది, ఇది డాలర్, విలువైన లోహాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపింది. ఇంకా, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, దీర్ఘకాలిక విధాన సంకేతాలు కూడా మార్కెట్‌ను ప్రభావితం చేశాయి.దేశీయంగా, బడ్జెట్ 2026లో బంగారం, వెండికి సంబంధించి ఎటువంటి ప్ర ధాన ప్రకటనలు లేవు. దేశీయంగా గట్టి మద్ధతు ఇచ్చే ప్రకటలు కూడా లేకపోవడం కూడా మరో కారణం. మార్కెట్లు ఇప్పుడు రాబోయే అర్బీఐనిర్ణయాలు, యూఎస్ ఉపాధి డేటా, పిఎంఐ డేటాపై దృష్టి సారించాయి, ఇవి ధరలు స్థిరీకరిస్తాయా లేదా మరింత అస్థిరతను చూస్తాయా అని నిర్ణయిస్తాయి.ప్రస్తుతానికి బంగారం, వెండి ధరల్లో అనిశ్చితి కొనసాగుతుందని నిపుణులు భావిస్తున్నారు. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీనియర్ విశ్లేషకుడు మానవ్ మోడీ ప్రకారం, రాబోయే కాలంలో ఈ లోహాల ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉండవచ్చు, కాబట్టి పెట్టుబడిదారులు జాగ్రత్తగా ముందుకు సాగాలి. ఇంతలో, ఆదివారం వరుసగా రెండో రోజు కూడా తగ్గుదల కొనసాగింది, ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో వెండి ధరలు కిలోగ్రాముకు తొమ్మిది శాతం తగ్గి ?2.65 లక్షలకు చేరుకోగా, బంగారం మూడు శాతం తగ్గి 10 గ్రాములకు ?1.47 లక్షలకు చేరుకుంది.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఓఅచీ)లో మార్చి నెలలో డెలివరీ చేయాల్సిన వెండి ధర లో సర్క్యూట్‌ను తాకింది. ఏఓ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇ఼ఉ-కమోడిటీ ఉ కరెన్సీ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ ప్రణవ్ మీర్ ప్రకారం, దేశీయ మార్కెట్లో బంగారం దాని ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయి నుంచి దాదాపు 20 శాతం తగ్గింది, వెండి దాదాపు 37 శాతం తగ్గింది, ఇది ఇటీవలి లాభాల బుకింగ్, ధరలలో ర్యాలీ తర్వాత సహజ క్షీణతను ప్రతిబింబిస్తుంది.విలువైన లోహాలకు 2025 అద్భుతమైన సంవత్సరంగా నిలిచింది. 1979 తర్వాత బంగారం అత్యధిక వార్షిక లాభాల్ని నమోదు చేసింది.ట్రంప్ సుంకాల భయాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన షేర్ల ధరలు పెరగవచ్చనే అంచనాలమధ్య ఫైనాన్షియల్ మార్కెట్లలో ఆందోళన ఏర్పడటంతో బంగారం, వెండి ధరలు కొత్త రికార్డుల్ని తాకాయి.బంగారం ధర ఈ ఏడాది జనవరి చివరి నాటికి 5,500 డాలర్లను దాటింది, వెండి ధర కూడా 'ఆల్‌టైమ్ హై'కి చేరింది.2026లో ఫెడరల్ రిజర్వ్ రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించవచ్చని వాల్‌స్ట్రీట్ వర్గాలు భావిస్తున్నాయి. వడ్డీ రేట్లు తగ్గితే బంగారం ఆకర్షణీయ పెట్టుబడిగా మారుతుంది.బంగారం ధరలు పెరగడానికి మరో పెద్ద కారణం లభ్యత. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ట్రేడ్ అసోసియేషన్ ప్రకారం ఇప్పటి వరకు 216,265 టన్నుల బంగారాన్ని మాత్రమే వెలికి తీశారు.కొన్నేళ్ల క్రితం వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేయడం మొదలు పెట్టడంతో బంగారం ధరలు పెరగడం మొదలైంది.అయితే గత ఏడాది కాలంలో అమెరికా సుంకాల వంటి అంతర్జాతీయ పరిణామాలు బంగారాన్ని మరింత ఆకర్షణీయ పెట్టుబడిగా మార్చాయి. ఆర్థికపరమైన ఆందోళనలు కూడా బంగారం విలువ పెరగడానికి కారణమైనప్పటికీ, పరిస్థితులు చక్కబడినప్పుడు లేదా లాభాలు చాలని ఇన్వెస్టర్లు భావించినప్పుడు ధరలు అంతే తేలిగ్గా పడిపోవచ్చు.అంతర్జాతీయ ఇంధన మార్కెట్లలోనూ ఇదే ట్రెండ్ కొనసాగింది.

సూర్యసేన
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9951241048

# వైసీపీకి వరుస షాకులు




నెల్లూరు, : ఏపీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు వరుస షాకులు తగులుతున్నాయి. తాజాగా మరో ఇద్దరు నేతలపై కేసులు నమోదయ్యాయి. మాజీ మంత్రి విడదల రజిని, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు అందించారు. సీఎం చంద్రబాబు, సోమిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాకాణిపై కేసులు నమోదు కాగా.. పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాకాణి ఇంటికి వెళ్లి నోటీసులు అందజేశారు.ఏపీ రాజకీయాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కేసు అధికార, విపక్ష పార్టీల మధ్య నిప్పు రాజేసింది. దీంతో మాటల తూటాలు, ఇళ్లపై దాడులు, కేసులు.. ఇలా ఏపీ రాజకీయం మొత్తం వేడెక్కిపోయింది. ఈ క్రమంలోనే విపక్ష వైసీపీ నేతలకు వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ మీద కేసులు నమోదు కాగా.. తాజాగా మరికొందరు మాజీ మంత్రులు కూడా కేసులు, నోటీసులతో ఉక్కిరిబిక్కిరయ్యే పరిస్థితి.తాజాగా మాజీ మంత్రి విడదల రజనీపై కేసు నమోదైంది. జనవరి 30వ తేదీన విడదల రజిని అనుచరులు, టీడీపీ నాయకుల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో టీడీపీ నేతలు విడదల రజనీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా యడ్లపాడు పోలీసులు విడదల రజినితో పాటుగా 21 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేసు నమోదు చేశారు.మరోవైపు వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాకాణి ఇంటికి వెళ్లిన పోలీసులు.. ఆయనకు నోటీసులు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నేతలు చేసిన ఫిర్యాదు ఆధారంగా.. కాకాణిపై కేసులు నమోదయ్యాయి. నెల్లూరు గ్రామీణం, మనుబోలు, పొదలకూరులో కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే విచారణకు రావాలంటూ కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు.అటు వినుకొండ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత బొల్లా బ్రహ్మనాయుడుపైనా కేసు నమోదైంది. వినుకొండ పోలీసులు బొల్లా బ్రహ్మనాయుడు మీద కేసు నమోదు చేశారు. జనవరి 31వ తేదీ వినుకొండలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో బొల్లా బ్రహ్మనాయుడు, ఇతర వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోపులాట జరగ్గా.. ఓ కానిస్టేబుల్‌ను వైసీపీ నేతలు తోసేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో కానిస్టేబుల్ గాయపడినట్లు చెప్తున్నారు. ఈ కానిస్టేబుల్ ఫిర్యాదు ఆధారంగానే బొల్లా బ్రహ్మనాయుడుతో పాటుగా 27 మంది వైసీపీ నేతలపై వినుకొండ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్లాన్ వర్కౌటవుతుందా: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆశించిన స్థాయిలో ప్రజల నుంచి స్పందన రావడం లేదు. తమ పార్టీ నేతలపై దాడులకు తెగబడుతున్నారని జగన్మోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే గతంలో జగన్ ఇలాంటి దాడుల విషయంలో వ్యవహరించిన తీరును ఇప్పటికీ ప్రజలు గుర్తు చేస్తున్నారు. వారికి గుర్తు లేకపోతే సోషల్ మీడియా గుర్తు చేస్తోంది. బీపీలు వస్తే పార్టీ కార్యకర్తలు, అభిమానులు దాడి చేస్తారు అన్న జగన్ మాటను ఎక్కువ మంది గుర్తు చేస్తున్నారు. అప్పట్లో టిడిపి నేత ఒక్కరూ బోస్ డీకే అనే పదాన్ని వాడారు. దానిని విచిత్రమైన బూతుగా మార్చారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. చివరకు జగన్మోహన్ రెడ్డి అదే మాటను వక్రీకరిస్తూ.. తనను అంత మాట అంటే అభిమానులకు బీపీ వచ్చి ఆ టిడిపి నేత ఇంటిపై పడ్డారని.. అందులో ఎంత మాత్రం తప్పు లేదని తేల్చేశారు. ఇప్పుడు మాజీ మంత్రి అంబటి రాంబాబు మీడియా సమక్షంలో, పోలీసుల సమక్షంలో చంద్రబాబుపై బూతు పదం ప్రయోగించారు. ఇప్పుడు కూడా బీపీ వచ్చింది అని చంద్రబాబు ప్రకటించలేదు. ఎంతవరకు ఆయన సంమయమనం పాటించమని పార్టీ శ్రేణులను కోరేరే తప్ప ఇలా సమర్థించలేదు.




## పిడిఎఫ్ బియ్యం గుర్తించేందుకు

# 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లు

విజయవాడ, : రాష్ట్రంలోని వేర్వేరు పోర్టుల ద్వారా పిడిఎఫ్ బియ్యం.. విదేశాలకు తరలిపోతోంది. పౌరసరఫరాల అధికారుల తనిఖీల్లో అనేక సందర్భాల్లో ఈ విషయం బయటపడింది. కేసులు కూడా పెట్టారు. కాకినాడ పోర్ట్‌లో రేషన్ బియ్యంవ్యవహారంలోసిట్ ఎంక్వ యిరీ కూడా నడుస్తోంది. ఇక విశాఖ పోర్టు నుంచి కూడా బియ్యం విదేశాలకు తరలిపోతుందనేది పౌరసరఫరాల శాఖ గట్టిగా నమ్ముతు ంది. ఇటీవల తరలించేందుకు గోడౌన్లో సిద్ధంగా ఉంచిన బియ్యన్ని కూడా అధికారులు గుర్తించారు. ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్‌మెంట్ ను మరింత పటిష్టం చేశారు.నిఖీ చేస్తున్న సమయంలో ఆ బియ్యంపై అనుమానం వస్తే వాటిని ల్యాబ్ కు పంపి పరీక్షలు చేసిన తర్వాత మాత్రమే వాటిపై ఒక నిర్ధారణకు రావాల్సి ఉంటుంది. ఆ రిపోర్టు వచ్చేలోగా ఈ రవాణా సంబంధిత సమస్యలు ఎదురవుతున్నాయి అనేది..గతంలో అనేకమందిఎగుమతిదారులు పౌరసరఫరాల మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే.. వాటిని అధిగమించేందుకు ప్రభు త్వం సంస్కరణలు తీసుకువచ్చింది.. బియ్యం పై అనుమానం వచ్చిన వెంటనే చెక్ చేసి అప్పటికప్పుడు నిర్ధారించుకునేలా ఓ సరికొత్త ప్రణాళికనూ సిద్ధం చేసింది ప్రభుత్వం. పౌరసరఫరాల శాఖ ప్రత్యేక మొబైల్ ర్యాపిడ్ కిట్లను రంగంలోకి దింపింది. 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లను సిద్ధం చేసింది. వాటిని పౌరసరఫరాల శాఖ అధికారులకు నుంచి ఎన్ఫోర్స్మెంట్ పటిష్టం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్..పౌరసరఫరాల శాఖలో గత సంవత్సర కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా నాణ్యమైన పోర్టిఫైడ్ రైస్ ప్రజలకుఅందిస్తున్నందని.. ప్రభుత్వం అందించే బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిడిఎస్ బియ్యం అవునో కాదో గుర్తించడానికి 700 మొబైల్ రాపిడ్ కిట్స్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ రాపిడ్ కిట్లలో పొటాషియంథయో సైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ బాటిల్స్ ఉంటాయని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే పోర్టిఫైడ్ రైస్ అయినట్లయితే.. ఈ ద్రావణాలు ఆ బియ్యంపై చల్లితే అవి ఎరుపు రంగుకు మారుతాయని.. బయట దుకాణాల్లో అమ్మే బియ్యం అయితే రంగు మారవు అని తెలిపారు. గతంలో అయితే అక్రమ బియ్యం పట్టుకున్న తర్వాత ల్యాబ్ కి పంపించడం వలన సమయం ఎక్కువగా తీసుకోవడం కోర్టులో నిరూపణ కష్టమయ్యేదని.. ఈ రాపిట్ కిడ్స్ వల్ల వెంటనే గుర్తించడానికి.. సీజ్ చేయడానికి వీలు కలుగుతుందన్నారు మంత్రి. ఎన్ఫోర్స్మెంట్లో రాజీ పడేది లేదని, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని.. అవకతవకలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధం గా మన రాష్ట్రంలోనే పౌర సరఫరాల విభాగంలో విప్లవాత్మక మార్పు లు తీసుకు వస్తున్నామన్నారు. బియ్యం తీసుకొచ్చే వాహనాలను నిరంతరం తనిఖీ చేయడానికి విశాఖ పోర్టు ప్రాంతంలో మూడు అంతర్గత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గాజువాక గేట్ వే సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, శ్రవణ్ సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, బిపిఎల్ ఇంటిగ్రల్ సి.ఎఫ్.ఎస్. పెదగంట్యాడ లలో మూడు చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే అవి పని చేయడం ప్రారంభించాయని చెప్పారు. ఈ చెక్ పోస్ట్ లు 24 గంటలు మూడు షిఫ్టుల్లో పని చేస్తాయని.. 33 మంది సిబ్బందిని నియమించామని మంత్రి తెలిపారుకాకినాడ పోర్టులో గతంలో జరిగిన అక్రమ రవాణా జరిపిన వారిపై చట్ట పరమైన చర్యలు.. వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అన్నారు. మన దేశానికి సంబంధించిన పీడీఎస్ రైస్ మన పోర్టుల నుండి అక్రమ రవాణా జరగకూడదని.. అందుకే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈ విధానం కాకినాడలో విజయవంతంగా అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 4 కోట్ల 42 లక్షల మందికి క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులు అందించడం జరిగిందని, 89% మంది వీటి ద్వారా రైస్ తీసుకుంటున్నారని తెలుస్తుందన్నారు. వినియోగదారులకు బియ్యం సంబంధించిన సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాష్ట్రంలోని 29,752 చౌక ధర దుకాణాలలో ఎక్కడైనా రేషన్ బియ్యం తీసుకునే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 5 లక్షల 35 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుంటే.. ఈ ప్రభుత్వం గత 14 నెలలో 245 కోట్ల విలువైన 5 లక్షల 65 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 230 క్రిమినల్ కేసులు పెట్టామని.. కోర్టులలో విచారణ జరుగుతుందన్నారు. విశాఖపట్నం లో కూడా అలాంటి బియ్యం అక్రమ రవాణా జరగకుండా కంటైనర్ పోర్టు సందర్శించి సమావేశాలు నిర్వహించి హెచ్చరించడం జరిగింద న్నారు. న్యాయంగా, సక్రమంగా జరిపే వ్యాపారానికి ఆటంకాలు కలుగకుండా సహకరిస్తామని అప్పుడే తెలిపామన్నారు. ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా అమలు చేస్తామని కఠినంగా కూడా వ్యవహరిస్తామని మంత్రి పేర్కొన్నారు.పోర్టిఫైడ్ రైస్ అంటే 100 కేజీల బియ్యం లో ఒక కేజీ మల్టీ విటమిన్ మిక్స్, ఐరన్ తో కూడిన రైస్ కలుపుతారని.. అన్నారు పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్. వీటి పై ప్రజల్లో ప్లాస్టిక్ బియ్యం అనే అపోహ ఉన్నదని, నిజానికి బియ్యాన్ని పిండి చేసి దానిలో దాన్లో మల్టీ విటమిన్ మిక్స్ కలుపుతారన్నారు. ఇది సాధారణ బియ్యం కంటే పోషక విలువలు కలిగిన ఆహారం అని ఆయన పేర్కొన్నారు.

# ఎన్ హెచ్ పై హ్యామ్ పద్ధతిలో రోడ్లు

హైదరాబాద్, : తెలంగాణ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఊపిరి నింపింది. హ్యామ్ విధానంలో పలు కొత్త జాతీయ రహదారుల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మొత్తం రూ.25,661 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 431 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుల్లో కేంద్రం 40 శాతం, నిర్మాణ సంస్థలు 60 శాతం నిధులు వెచ్చించనున్నాయి.కేంద్రం దేశవ్యాప్తంగా 124 జాతీయ రహదారుల నిర్మాణాన్ని ఆమోదించింది. మొత్తం రూ.3.45 లక్షల కోట్లతో 6,376 కిలోమీటర్ల రహదారుల పనులు చేపట్టే ప్రణాళిక రూపొందించారు. వీటిలో తెలంగాణకు చెందిన ఐదు ప్రధాన మార్గాలకు చోటు దక్కింది.అర్మూర్?జగిత్యాల, జగిత్యాల? మంచిర్యాల్ మార్గాలను నాలుగు లేన్లుగా విస్తరించనున్నారు. అలాగే జగిత్యాల?కరీంనగర్ మధ్య రహదారి విస్తరణ కూడా ఈ జాబితాలో ఉంది. హైదరాబాద్ ట్రిపుల్ ఆర్, హైదరాబాద్- పనాజీ సెక్షన్‌లోని మహబూబ్ నగర్ నుంచి రాయచూర్ వరకు ఉన్న ఎన్‌హెచ్?167 రహదారికి కూడా నిధులు కేటాయించారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణానికి రూ.15,627 కోట్ల నిధులు మంజూ రయ్యాయి. ఈ 160 కిలోమీటర్ల రహదారిని జాతీయ రహదారిగా గుర్తించి ఎన్‌హెచ్?161ఏఏగా నిర్ణయించారు.మహబూబ్ నగర్ నుంచి కర్ణాటక సరిహద్దులోని గూడెబల్లూరు వరకు 80 కిలోమీటర్ల మార్గాన్ని రూ.2,662 కోట్లతో ఫోర్ లేన్‌గా విస్తరించనున్నారు. జగిత్యాల-మంచిర్యాల్ రహదారికి రూ.2,550 కోట్లు, అర్మూర్ జగిత్యాల రహదారికి రూ.2,338 కోట్లు,



జగిత్యాల కరీంనగర్ రహదారికి రూ.2,384 కోట్ల నిధులు కేటాయించారు.ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్ర రవాణా వ్యవస్థలో పెద్ద మార్పు రావొచ్చు. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర రహదారులు విస్తరించడంతో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది.

# సూర్యాపేటలో కాంగ్రెస్ కు బలమైన బిసి నాయకత్వం అవసరం...

### - పట్టణ అధ్యక్ష పదవి రేసులో శనగాని రాంబాబు గౌడ్, పార్టీ శ్రేణుల్లో ప్రధాన చర్చ
### - క్షేత్రస్థాయిలో కష్టపడే వారికి అవకాశం ఇవ్వాలి



**సూర్యాపేట, మే 15 (సూర్య సేన) :** సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ రాజకీయాల్లో ప్రస్తుతం శనగాని రాంబాబు గౌడ్ పేరు ప్రధాన చర్చగా మారింది. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా నిస్వార్థంగా పనిచేస్తూ కార్యకర్తలతో, ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు.



కష్టకాలంలో కూడా కాంగ్రెస్ పార్టీని వీడకుండా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు నడిపిన నాయకుడిగా ఆయనపై పార్టీ వర్గాల్లో విశ్వాసం పెరిగింది. తెలంగాణ ఉద్యమకారులు, ఆర్టిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జి. గోవర్ధన్ మాట్లాడుతూ, సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి శనగాని రాంబాబు గౌడ్ కు అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు.

పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుడికి సముచిత గుర్తింపుగా అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీకి బలమైన బిసి నాయకత్వం అవసరం సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ ప్రస్తుతం క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులకు గుర్తింపు ఇవ్వడం ద్వారా యువతలో, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం తీసుకురావచ్చని వారు భావిస్తున్నారు. ఇలాంటి సమయంలో ప్రజల్లో ఆదరణ కలిగిన నాయకుడిగా శనగాని రాంబాబు గౌడ్ పేరు ముందుకు రావడం గమనార్హం. యువత, రైతులు, సాధారణ కార్యకర్తలతో ఆయనకు ఉన్న అనుబంధం పార్టీకి బలంగా మారుతుందని కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయ పడుతున్నాయి.

**సాధారణ కార్యకర్త నుంచి ప్రభావవంతమైన నాయకుడిగా**

శెనగాని రాంబాబు గౌడ్ రాజకీయ ప్రస్థానం సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ప్రారంభమైంది. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, ప్రజల్లో తిరుగుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఏర్పరుచుకున్నారు. పదవుల కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లో కొనసాగుతున్న నాయకుడిగా ఆయనను అభిమానులు అభివర్ణిస్తున్నారు. 2018 ఎన్నికల్లో దామోదర్ రెడ్డి నాయకత్వంపై నమ్మకంతో ఆయన మళ్లీ పాత గూటికి చేరారు. అంతకుముందు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పటికీ, కష్టపడే కార్యకర్తలకు, నాయకులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో దానికి రాం రాం చెప్పి... తనకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చే కాంగ్రెస్ పార్టీని ఎంచుకున్నారని ఆయనకు సన్నిహితులు చెబుతున్నారు.

**నాడు దామన్న బంధం.. నేడు సర్వోత్తమన్న ఆశీస్సులు**

రాంబాబు గౌడ్‌కు దామోదర్ రెడ్డి తో మంచి అనుబంధం. ముఖ్యంగా స్వర్గీయ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ప్రజా సేవా దృక్పథం ఆయనను ప్రభావితం చేసిందని కార్యకర్తలు చెబుతున్నారు. మునిసిపల్ ఎన్నికలలో ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి నాయకత్వంలో కూడా ఆయన పార్టీ కోసం చురుకుగా పని చేస్తూ పలు వార్డుల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేశారని కార్యకర్తలు గుర్తు చేస్తున్నారు.

**రైతులతో మమేకమైన నాయకత్వం**

వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్‌గా పనిచేసిన అనుభవం రాంబాబు గౌడ్‌కు రైతు సమస్యలపై మంచి అవగాహనను తీసుకొచ్చింది. పంట ధరలు, మార్కెట్ సమస్యలు, రైతుల ఇబ్బందులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారని రైతు సంఘాల నాయకులు చెబుతున్నారు. రైతులతో పాటు కూలీలు, చిన్న వ్యాపారులు, యువతతో కూడా ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయని కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. గ్రామీణ ప్రజల మనోభావాలను దగ్గరగా అర్థం చేసుకునే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది.

**సామాజిక సేవలో ముందుండే వ్యక్తిత్వం**



రాజకీయాలతో పాటు సామాజిక సేవలో కూడా రాంబాబు గౌడ్ చురుకుగా పాల్గొంటున్నారు. అవసరమైన వారికి సహాయం చేయడం, ప్రజా సమస్యలపై స్పందించడం, యువతకు ప్రోత్సాహం ఇవ్వడం వంటి అంశాల్లో ఆయన ముందుంటారని స్థానికులు చెబుతున్నారు. స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేసే నాయకుడిగా ఆయన పేరు సంపాదించుకున్నారు.

**కార్యకర్తల్లో పెరుగుతున్న ఆశాభావం**

సూర్యాపేట కాంగ్రెస్ కార్యకర్తల్లో ప్రస్తుతం ప్రత్యేక ఆశాభావం కనిపిస్తోంది. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నాయకులకు ఈసారి గుర్తింపు లభిస్తుందనే నమ్మకం వ్యక్తమవుతోంది. శనగాని రాంబాబు గౌడ్ పేరు పట్టణ అధ్యక్ష పదవికి బలంగా వినిపిస్తుండటంతో కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగింది. క్షేత్రస్థాయిలో అందరితో కలిసి పనిచేసే నాయకత్వ లక్షణాలు ఆయనలో ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**యువతతో బలమైన అనుబంధం**

రాబోయే రాజకీయ పరిణామాల్లో యువత పాత్ర కీలకమవుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అలాంటి సమయంలో యువతతో నేరుగా మమేకమయ్యే నాయకుడికి బాధ్యతలు అప్పగించడం పార్టీకి ఉపయోగ పడుతుందని కాంగ్రెస్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా రాంబాబు గౌడ్‌కు పట్టణంలో మంచి పేరు ఉందని స్థానికులు చెబుతున్నారు.

**నిస్వార్థంగా పనిచేసే నాయకులను గుర్తించాలి**

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టకాలంలో కూడా నిబద్ధతతో పనిచేసిన నాయకులకు గుర్తింపు ఇవ్వాలనే డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. క్షేత్రస్థాయి పరిస్థితులను అర్థం చేసుకుని కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని కాంగ్రెస్ కార్యకర్తలు భావిస్తున్నారు.



సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు శనగాని రాంబాబు గౌడ్‌కు అప్పగిస్తే పార్టీకి కొత్త ఉత్సాహం రావడంతో పాటు కార్యకర్తల్లో మరింత నమ్మకం పెరుగుతుందని పార్టీ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## ఘనంగా ఏబీఎన్ రిపోర్టర్ మల్లేష్ బర్త్‌డే వేడుకలు





**సూర్యాపేట టౌన్, మే 15 (సూర్య సేన) :** మీడియా రంగంలో సేవలందిస్తున్న ఏబీఎన్ ఛానల్ రిపోర్టర్ రాగిరి మల్లేష్ పుట్టినరోజు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలో జర్నలిస్టుల సమక్షంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులో మాట్లాడుతూ రాగిరి మల్లేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ టివీ9 చల్ల చంద్రశేఖర్, టీవీ5 శేఖర్, వి6 వెలుగు సురేష్, సాక్షి రెబ్బ విజయ్, క్యూ న్యూస్ శ్రీనివాస్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య, ఎలక్ట్రాన్ మీడియా కార్యదర్శి నందిపాటి సైదులు, పాల్వాయి అజయ్ తదితరులు పాల్గొన్నారు

## జంతు హింసకు పాల్పడితే కఠిన చర్యలు - రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్






నల్గొండ, మే 15 (సూర్య సేన) : జంతు హింస కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "జంతు హింస నివారణ సంఘం జిల్లా స్థాయి సమావేశంలో " మాట్లాడుతూ జంతువులను హింసించరాదని, ప్రేమా, దయ,మానవత్వంతో చూసుకోవాలని చెప్పారు. జంతు హింసకు పాల్పడిన వారిపై జంతు సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జంతువుల రవాణా విషయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ,ఒకే వాహనంలో అధిక సంఖ్యలో జంతువులను మరణించరాదని, ప్రతి వాహనంలో పరిమిత సంఖ్యలో మాత్రమే తరలించాలని , పశు వైద్యాధికారి సర్టిఫికేట్ లేకుండా జంతువులను తరలించడం నేరమని స్పష్టం చేశారు. రవాణా వాహనాల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఉండాలని, ట్రాన్స్‌పోర్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండి జంతువుల అక్రమ రవాణాను అడ్డుకోవాలని సూచించారు. ఇతర మార్గాల ద్వారా జంతువులను అక్రమంగా తరలించే వారిని గుర్తించి పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీల్లో జంతువులకు ఆశ్రయం కల్పించే విధంగా షెల్టర్లు ఏర్పాటు చేయాలని, రోడ్లపై తిరిగే పశువులను గోశాలలకు తరలించాలని సూచించారు. వీధి కుక్కల నియంత్రణ కోసం త్వరలో కుక్కల దత్తత కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఏబీసీ సెంటర్లు లేని ప్రాంతాల్లో త్వరితగతిన వాటిని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పిల్లలు వీధి కుక్కల బారిన పడకుండా ప్రతి పాఠశాలలో అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అదనపు ఎస్పీ రమేష్, జిల్లా పశు సమర్ధ అధికారి డాక్టర్ రమేష్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## పెట్రో ధరల పెంపుతో ప్రజలపై భారమేసిన కేంద్రం: సిపిఐ



**– బీజేపీ విధానాలపై ధూళిపాళ ధనుంజయ నాయుడు విమర్శలు**

**నేరేడుచర్ల ప్రతినిధి, మే 15 (సూర్య సేన) :** పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలను మరోసారి మోసం చేసిందని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆరోపించారు. శుక్రవారం నేరేడుచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నికల సమయంలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచబోమని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల అనంతరం ధరలు పెంచడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. ఇటీవల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచారని, త్వరలో గృహ వినియోగ సిలిండర్ ధరలను కూడా పెంచేందుకు కేంద్రం సిద్ధమవుతోందని విమర్శించారు. గల్ఫ్ దేశాల్లో యుద్ధ పరిస్థితులను సాకుగా చూపిస్తూ ధరలు పెంచుతున్నారని, కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే విధంగా కేంద్రం పనిచేస్తోందని ఆరోపించారు. దేశ అప్పులు భారీగా పెరిగినా ప్రజలకు ఉచిత విద్య, వైద్యం, సబ్సిడీలు అందించడం లేదన్నారు. స్మార్ట్ విద్యుత్ మీటర్ల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని, ఈ విధానాల వల్ల విద్యుత్ బిల్లులు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు బీజేపీ మాయమాటలు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేరేడుచర్ల మండల సీపీఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, పాలకవీడు మండల కార్యదర్శి మూళ్ల జానయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ప్రజాసంఘాల నాయకులు బండి శ్రీనివాస్, పొనుగోటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చెరువుల్లో గుర్రపుడెక్క తొలగించాలి...

**– భారత రాష్ట్ర సమితి నాయకులు కామేష్ రెడ్డి ,భూపేష్ గౌడ్**

**రంగారెడ్డి, మే 15 (సూర్య సేన) :** చెరువులలో పరుచుకున్న గుర్రపు డెక్కన్ వెంటనే తొలగించాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. జూన్ 5 వరకుఅధికారులు తగిన చర్యలు తీసుకోకపోతే బయట నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ లోని బడంగ్ పేట సర్కిల్ ప్రశాంతి హిల్స్ డివిజన్ లో గల పెద్ద చెరువు మీరుపేట డివిజన్ పరిధిలో గల మంత్రాలు చందన చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కే ఆకుతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకునేందుకు భారత రాష్ట్ర సమితి మీర్ పేట శాఖ అధ్యక్షులు ఆర్కాల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు పరిసర కాలనీలలో పర్యటించారు. ఆయా చెరువులలో గుర్రపు డెక్క కారణంగా దోమలు వృద్ధి చెంది ఇండ్లలోకి ప్రవేశిస్తున్నాయని చెరువుల నుంచి దుర్వాసన వ్యాపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కామేష్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్



దిండు భూమేష్ గౌడ్ మాట్లాడుతూ వారం పది రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే పరిసర కాలనీవాసులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అనిల్ కుమార్ యాదవ్, సిద్దాల బీరప్ప, భారత రాష్ట్ర సమితి నాయకులు, లక్ష్మణ్, సునీత, బాలరాజ్, బిందు మాధవి, సంతోష్ యాదగిరి రెడ్డి రవీందర్ రెడ్డి చారి రజాక్, భరత్ ,దయానంద్ జాగల్ రెడ్డి శాంత,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో నీడలో మనిషి--- మంజుల పత్తిపాటి

అడవుల గుండెలో గొడ్డలి గాయంతో
స్వచ్ఛమైన చల్లని గాలి ఆవిరి అయిపోయింది..!
కాలుష్యపు పొగలు ఎగసి
పక్షుల పాటల మాధుర్యం
మాయమైపోయింది..!

పచ్చదనం పెరిగితే చల్లని రేపు వస్తుంది అని
గ్రహించలేకపోతున్నాం..!
పచ్చని పంట పొలాలను వెంచర్లు చేస్తూ...
నేలతల్లి శరీరానికి తూట్లు పొడుస్తున్నాం
అని గ్రహించలేకపోతున్నాం..!

ఎల్ నినో ప్రకృతి శ్వాసలో పుట్టిన అలజడే
కాని .. మన పాపాల వేడితో అది ప్రళయగర్జనయి
మన మీదకు వస్తుంది..!
ఒక వైపు ఎండల తుపాను నేలని కాలుస్తుంటే...
మరో వైపు వరదల రాక్షసి ఊర్లను ముంచేస్తుంది
ఇది ప్రకృతి కోపం కాదు మనం చేసిన పాపం
ప్రళయగర్జనయి మన మీదకు వస్తుంది..!

కాబట్టి ఇప్పటికైనా మేలుకో మనిషీ...
ఒక మొక్క నాటు...



భూమి నవ్వేలా ప్రేమతో మొక్కను కాపాడి...
బావితరాల భవిష్యత్తును నిలబెట్టు..!

**రచన: మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218.**

## పుస్తక పఠనంతోనే విజ్ఞాన సముపార్జన..

**– పీఎం శ్రీ పాఠశాలలో గ్రంథాలయ పుస్తక ప్రదర్శన**

**నేరేడుచర్ల ప్రతినిధి, మే 15 (సూర్య సేన) :** ప్రజాపాలన-- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లలో శుక్రవారం గ్రంథాలయ పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులతో పుస్తక పఠనం చేపట్టారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఎం.బాలు మాట్లాడుతూ విద్యార్థుల విజ్ఞాన సముపార్జన పుస్తక పఠనంతో ముడిపడి ఉంటుందని అన్నారు. పాఠశాల గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు




బట్టు మధు మాట్లాడుతూ వ్యక్తి మానసిక వికాసానికి పుస్తక పఠనం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. జాతీయ నాయకులు పుస్తక పఠనం, రచనల ద్వారా ప్రజలకు మార్గనిర్దేశకులుగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకుడు పర్వత నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎం.జానకిరాములు, సరస్వతి, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో పొదుపు...

దేశ ప్రగతికి గెలుపు
(పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం ( ఇరాన్ అమెరికా ఉద్రిక్తతల )
నేపథ్యంలో దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవడానికి నరేంద్ర మోడీ
ఇచ్చిన ఏడు పొదుపు పిలుపులకు స్పందిస్తూ రాసిన కవిత)



యుద్ధ సంక్షోభం
దేశ రక్షణకు పొదుపు
మంత్రం కావాలి

పచ్చిమాసియా తీరాల్లో
కమ్ముకున్న యుద్ధ మేఘాలు
చమురు ధరల సంక్షోభం
దేశ ప్రగతికి అడ్డంకిగా
నిలిచిన వేళ ప్రధాని నరేంద్ర
మోడీ ఇచ్చిన పొదుపు
మంత్రం అందరం పాటిద్దాం

స్వయం నియంత్రణతో దేశ
ఆర్థిక వ్యవస్థను కాపాడుదాం

వాహనాల వాడకం తగ్గిద్దాం
ప్రజా రవాణాను ఆశ్రయిద్దాం
ఒకే కారులో నలుగురం
ప్రయాణిద్దాం
ఇంధన భారాన్ని తగ్గిద్దాం
అనవసరపు ప్రయాణాలకు
స్వస్తి పలుకుదాం

వర్క్ ఫ్రమ్ హోంకు
ప్రాధాన్యత ఇద్దాం
బంగారు కొనుగోళ్ళుఆపి
విదేశీ మారకపు నిల్వలు
రక్షిద్దాం

పసిడిపై మోజును ఏదాది
పాటు వాయిదావేద్దాం

విదేశీ దిగుమతులు అడ్డుకుందాం
దిగుమతుల ప్రత్యామ్నాయ
ఉత్పత్తులు పెంచుదాం

పరాయి దేశాల వంట
నూనెల వాడకాన్ని తగ్గిద్దాం
స్వదేశీ నూనెలను ప్రోత్సహిద్దాం
ప్రకృతి సాగును ప్రోత్సహిద్దాం
విదేశీ విహార యాత్రలు వద్దు

స్వదేశీ పర్యటనే ముద్దు
స్వదేశీ మంత్రంతో ఆత్మనిర్భర
భారతను గెలిపిద్దాం

సొంత సుఖాల కన్నా
దేశ ప్రజల శ్రేయస్సేమిన్న
జాతి అభివృద్ధే ధ్యేయంగా
స్వదేశీయే జాతి జీవనశైలిగా
ఎంచుకుందాం స్వదేశీ
ఉత్పత్తులను నమ్ముదాం
స్వదేశీ ముద్దు విదేశీ వద్దు

ప్రధాని చెప్పిన ఏడు సూత్రాలు
పాటించడం మన జాతీయ
బాధ్యతగా స్వీకరిద్దాం
భారత దేశ ప్రతిష్ఠలు
ప్రపంచానికి చాటుదాం

పొదుపు అనే ఆయుధంతో
సంక్షోభాన్ని ఎదుర్కొందాం

ఆడంబరాలు వద్దు ఆదాయాన్ని
మించి వ్యయం చేయద్దు
అప్పుల పాలు కావద్దు
మిత వ్యయ మంత్రమే
మన ఆర్థిక వికాస తంత్రమై
ప్రగతికి దిక్సూచి కావాలి

మితవ్యయమే మనకు
రక్షణ కవచం అవుతుంది

ఆదాయాన్ని మించి ఖర్చు
చేయద్దు పొదుపుంచేసే
గుణమే ప్రగతికి పురోగతికి
మూలం
అవసరాల కోసం పరిమిత
ధనాన్ని వాడాలి
అనవసరపు కొనుగోళ్లకు
దూరంగా ఉండాలి
నేటి పొదుపే రేపటికి మదుపు
ఆర్థిక క్రమశిక్షణే వృద్ధికి
అభివృద్ధికి దిశ దశ కావాలి

కష్టపడి సంపాదించిన
ధనాన్ని దాచుకో
జాగ్రత్తగా వాడుకో
ఆర్థిక స్వతంత్రాన్ని
రక్షించుకో

అపరిమిత కోరికలకు పరిమిత
వనరులకు మధ్య సంతులితను
పాటించాలి సహజ వనరుల
అభివృద్ధితో ఆర్థిక వ్యవస్థలో
వెలుగులు నింపాలి

ప్రభుత్వం పౌరసమాజం
పరిమిత ప్రత్యామ్నాయ
ప్రయోజనాలున్న వనరులను
అభిలషణీయంగా
ఉపయోగించాలి

ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి
ఉత్పాదకత ఉపాధి
ఆదాయాలను సృష్టించాలి
మానవ వనరుల వికాసంతో
సంక్షోభాలను నివారించే శక్తి
సామర్థ్యాలు పెరుగాలి
సుస్థిర ఆర్థికాభివృద్ధితో
ఆర్థిక వ్యవస్థలో స్వావలంబన
స్వయం స్వమృద్ధి జరగాలి

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు తెలంగాణ**
**ఎకనామిక్ ఫోరం**
**కాలమిస్ట్ రచయిత**
**కరీంనగర్9440245771**

# జిల్లా కేంద్రంలో పోలీసు విస్తృత తనిఖీలు






**– మాదకద్రవ్యాల నిర్మూలన తనిఖీలు..**
**పాల్గొన్న యాంటీ నార్కోటిక్ డాగ్ రోలెక్స్..**

**సూర్యాపేట టౌన్, మే 15 (సూర్య సేన) :** డ్రగ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాల నిరోధించడం లో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో యాంటి నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది పీఎస్ఆర్ సెంటర్, ఖమ్మం అండర్ పాస్, బస్టాండ్ ప్రాంతాల్లో ఉన్న టీ దుకాణాలు, పాన్ షాప్స్ నందు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ లు ఏడుకొండలు, శివ తేజ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలని కలుపుతూ ప్రధాన జాతీయ రహదారిపై రవాణా పరంగా ముఖ్య కేంద్రంగా ఉన్న సూర్యాపేట పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు గుర్తించడం లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించామన్నారు. గంజాయి డ్రగ్స్ లాంటి పదార్థాలు అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేశామన్నారు. మాదక ద్రవ్యాలు గుర్తించే డాగ్ నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తనిఖీల్లో పాల్గొని పాన్ డబ్బాలు, టి దుకాణాలు, అనుమానిత వస్తువులు, తనిఖీ చేయడం జరిగినది.

# బావిలో మునిగి బాలుడు మృతి..

**– మంగాపురంలో విషాదఛాయలు కన్నీరు మున్నీరవుతున్న తల్లిదండ్రులు**



**గరిడేపల్లి ప్రతినిధి, మే 15 (సూర్య సేన) :** బావిలో ఈతకు దిగి ప్రమాదవశాత్తు ఓ బాలుడు మృతిచెందిన ఘటన గరిడేపల్లి మండల పరిధిలోని మంగాపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గరిడేపల్లి ఎస్ఐ బి.శ్రీకాంత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మంగాపురం గ్రామానికి చెందిన గుండు అంజయ్య కుమారుడు గుండు సాయి (14) నేరేడుచర్ల గురుకుల పాఠశాలలో 7వ తరగతి పూర్తి చేసి వేసవి సెలవుల కారణంగా ఇంటి వద్ద ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో స్నేహితులతో కలిసి మంజకాయలకు వెళ్లిన సాయి, అనంతరం అక్కడ సమీపంలో ఉన్న బానోతు రామచంద్ర బావిలో ఈతకు దిగాడు. ఈత రాకపోవడంతో ప్రమాదవశాత్తు బావిలో మునిగి మృతిచెందాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అక్కడికి చేరుకుని బాలుడిని బయటకు తీశారు. కుమారుడు మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. మృతుడి తండ్రి గుండు అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ దినోత్సవం




**– పుస్తక పఠనం ప్రతి విద్యార్థికి అవసరం విద్యా వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమం**

**హుజూర్‌నగర్ ప్రతినిధి, మే 15 (సూర్య సేన) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా ఐదో రోజు శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రామారావు మాట్లాడుతూ "లైబ్రరీకి వెళ్లని వారికి లైఫ్ లేదు" అనే నినాదంతో ప్రతి వ్యక్తికి పుస్తక పఠనం అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు తరగతి గదుల్లో పాఠాలు వినడంతో పాటు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకునేలా అధ్యాపకులు ప్రోత్సహించాలని సూచించారు. గ్రంథాలయానికి పుస్తకాలు బహుకరించిన ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్.ప్రియాంక, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.సునంద, ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ వెంకటేశ్వరులను ప్రిన్సిపాల్ అభినందించారు. అనంతరం 'ఆసియా ఎకానమిక్' పుస్తకాన్ని గ్రంథాలయానికి బహుకరించారు.

కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.సునంద, అధ్యాపకులు బి.శ్రీనివాస్, డాక్టర్ నగేష్, ఎస్.బాలరాజు, నాగార్జున, లక్ష్మీనారాయణ, మాలతి, స్రవంతి, రాధమ్మ, జాక్టో ఓపెన్ డిగ్రీ సైదా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ...



**గరిడేపల్లి ప్రతినిధి, మే 15 (సూర్య సేన) :** గరిడేపల్లి మండలం గారకుంటతండ గ్రామంలో ఉపాధి హామీ పనులు చేపడుతున్న కూలీలకు శుక్రవారం గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈసందర్భంగా ఎంపీడీఓ సరోజ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎండను దృష్టిలో పెట్టుకుని తెల్లవారుజామున 06 గంటల నుంచి 10గంటల వరకు పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ సర్పంచ్ సైదానాయక్, ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమ్య, టీఏ శిరీష, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు జయరాం, ఝాన్సీ, బూలీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ కార్పొరేషన్ సాధనకు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ లచైర్మన్ సహకరించాలి




**– బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ సాధన సమితి వ్యవస్థాపకులు రుద్రవీణ బాలసుబ్రమణ్యం**

**రంగారెడ్డి, మే 15 (సూర్య సేన) :** గురువారం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బసవరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన, పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాదు సుబ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రుద్రవీణ బాలసుబ్రమణ్యం కలిసి అభినందనలు తెలిపారు. బ్రాహ్మణ సంక్షేమ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన బసవరాజు శ్రీనివాస్ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు సాగించాలని అందుకు తమ సంపూర్ణ మద్దతు వారికే అందజేస్తున్నట్లు బాలసుబ్రమణ్యం టీం తెలిపారు.

# గరిడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్‌కు సన్మానం



**– శాంతి భద్రతలపై కాంగ్రెస్ నేతలతో చర్చ**

**గరిడేపల్లి ప్రతినిధి, మే 15 (సూర్య సేన) :** గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్‌ను కీతవారిగూడెం కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, సమాజ వ్యతిరేక శక్తుల నియంత్రణ, యువతను చెడు మార్గాలకు దూరంగా ఉంచడం, ప్రజలకు భద్రతాభావం కల్పించడం వంటి అంశాలపై చర్చించారు. పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, పోలీస్––ప్రజల సమన్వయం మరింత బలపడాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే చాందిమియా, గ్రామ అధ్యక్షుడు కీత సోమయ్య, గ్రామ కార్యదర్శి నర్సింగు వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ చిత్తలూరి వీరస్వామి, వార్డు సభ్యులు షేక్ మీరా, బండారు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారిని కలిసిన తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య అధ్యక్షులు పోచంపల్లి రమణారావు....

**రంగారెడ్డి, మే 15 (సూర్య సేన) :** మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారిని మర్యాదపూర్వకంగా కలిసిన పోచంపల్లి రమణారావు.

పుష్పగుచ్చంతో శాలువాతో సత్కరించారు. వారి యోగక్షేమాలు అడిగి అనేక విషయాలు చర్చించి నారు.

వీరితోపాటు జిజ్ఞాన ఆర్ట్స్ కల్చరల్ హెరిటేజ్ సొసైటీఅధ్యక్షురాలు గాయత్రి, తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్రఉప కోశాధికారి గూడా రాజేశ్వరరావు, ప్రచార కార్యదర్శిగూడ జయరాం, తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి శనగాని రాంబాబు గౌడ్ కు అవకాశం ఇవ్వాలి

– తెలంగాణ ఉద్యమకారులు, ఆర్టిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జి. గోవర్ధన్

సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనగాని రాంబాబుకు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారులు, ఆర్టిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జి. గోవర్ధన్ పేర్కొన్నారు.

పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా నిస్వార్థంగా పనిచేస్తూ కార్యకర్తలతో కలిసి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు శనగాని రాంబాబు గౌడ్ అని అన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు ఎంతో కీలకమని అన్నారు.

పార్టీ కష్టకాలంలో కూడా కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన నాయకుడికి గుర్తింపుగా పట్టణ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు. శనగాని రాంబాబు నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు.



# తిరుగులేని శక్తిగా భారత్...అమెరికా మ్యాగజైన్ వెల్లడి




ముంబై, మే, 15 (సూర్యసేన ప్రతినిధి): గత కొన్నేళ్లుగా భారత ఆర్థికవ్యవస్థ అత్యంత వేగవంతమైన వృద్ధిని సాధిస్తోంది. ముఖ్యంగా మనదేశ ఆర్థిక వృద్ధిని ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో అమెరికాకు చెందిన మ్యాగజైన్ 'వాషింగ్టన్ ఎగ్జామినర్' భారత్‌కు సంపన్న దేశంగా ఎదిగే సామర్థ్యం అత్యధికంగా ఉందని అభిప్రాయపడింది. భారత ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యే 2047 నాటికి ఇది సాధ్యమని మ్యాగజైన్ తన నివేదికలో పేర్కొంది. ముఖ్యంగా ప్రపంచదేశాలు భారత్‌ను ఎదుగుతున్న ఆర్థిక శక్తిగా చూస్తున్నాయని వెల్లడించింది. వాషింగ్టన్ ఎగ్జామినర్ నివేదిక కీలక అంశాలను ప్రస్తావించింది. ప్రధానంగా గడిచిన రెండు దశాబ్దాలను పరిగణలోకి తీసుకుని, 2003 నుంచి దేశ ఆర్థికవ్యవస్థ సగటు వార్షిక వృద్ధి రేటు 7 శాతానికి పైగా ఉందని పేర్కొంది. రాబోయే మరో 20 ఏళ్ల వరకు ఇదే వృద్ధి వేగాన్ని కొనసాగిస్తే దేశ తలసరి జీడీపీ 15,000 డాలర్లను దాటుతుంది. తద్వారా భారత్ అధిక-ఆదాయ పరిమితిని దాటేస్తుంది. దీనివల్ల భారత్ మిడిల్-ఇన్‌కమ్ ట్రాప్ నుంచి బయటపడుతుంది. ఈ స్థాయి వృద్ధితో మధ్య-ఆదాయ ట్రాప్‌లో చిక్కుకున్న బ్రెజిల్, దక్షిణాఫ్రికా, తుర్కియే వంటి ఆర్థిక వ్యవస్థలను భారత్ అధిగమించే అవకాశాలు ఉన్నాయి. భారతదేశ వృద్ధి అవకాశాలకు అనుకూలంగా అధిక జనాభా, పెరుగుతున్న సాంకేతికత వినియోగం, పాలసీలు వంటివి మద్దతునిస్తున్నాయని వాషింగ్టన్ ఎగ్జామినర్ తెలిపింది. ముఖ్యంగా యువత భారత్‌కు ఉన్న అతిపెద్ద బలం. అమెరికా, చైనాల కంటే భారత్‌లో ఎక్కువ యువత ఉంది. వచ్చే దశాబ్దాల్లో గణనీయమైన సంఖ్యలో యువత శ్రామిక శక్తిలో ప్రవేశించనుంది. దీనివల్ల ఉత్పాదకత పెరుగుతుంది. ఈ ధోరణి పటిష్టమైన దేశీయ మార్కెట్‌ను ఇస్తుంది. వృద్ధి కోసం ఎగుమతులపై ఆధారపడే పరిస్థితి ఉండదు. ఈ ప్రయోజనాలను పూర్తిగా ఉపయోగించుకోవడానికి, ప్రస్తుతం దేశంలో రోడ్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు, లాజిస్టిక్స్ కారిడార్ల వంటి మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఫలితంగా దేశంలో మరింత సమర్థవంతమైన రవాణా వ్యవస్థ సరఫరాను బలోపేతం చేస్తుందని నివేదిక వివరించింది.

# హెచ్‌పీసీఎల్ రికార్డు లాభం....




ముంబై, మే, 15 (సూర్యసేన ప్రతినిధి): హిందుస్థాన్ పెట్రోలియమ్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్), మార్చి త్రైమాసికానికి, 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికి రికార్డు లాభాన్ని ప్రకటించింది. బలమైన మార్కెటింగ్, రిఫైనింగ్ మార్జిన్లు ఇందుకు తోడ్పడ్డాయి. జనవరి- మార్చిలో హెచ్‌పీసీఎల్ స్టాండలోన్ నికర లాభం రూ.4,901.50 కోట్లుగా నమోదైంది 2024-25 ఇదే కాల లాభం రూ.3,354.98 కోట్ల కంటే ఇది 46% అధికం. పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావంతో, మార్చిలో అంతర్జాతీయంగా ముడి చమురు ధర బాగా పెరిగినా.. దేశీయంగా పెట్రోలు, డీజిల్ రిటెయిల్ ధరలు సవరించనందున ఇతర ప్రభుత్వ రంగ చమురు విక్రయ సంస్థలతో పాటు హెచ్‌పీసీఎల్ కూడా భారీగా నష్టపోయింది. అయినా జనవరి- మార్చిలో రికార్డు లాభాన్ని సంస్థ నమోదుచేయడం గమనార్హం. అయితే ప్రస్తుత త్రైమాసికం (ఏప్రిల్- జూన్) కష్టంగానే ఉండొచ్చని, సంస్థ నష్టాలను నమోదు చేసే అవకాశం ఉందని హెచ్‌పీసీఎల్ ఛైర్మన్, ఎండీ వికాస్ కౌశల్ తెలిపారు. సమీక్షిస్తున్న త్రైమాసికంలో బ్యారెల్ ముడి చమురును ఇంధనంగా మార్చడం ద్వారా 8.79 డాలర్లను సంస్థ ఆర్జించింది. 2024-25 ఇదే కాలంలో ఇది 5.74 డాలర్లుగా ఉంది. 2025-26లో రెట్టింపునకు పైగా లాభం: 2025-26 ఆర్థిక సంవత్సరంలో హెచ్‌పీసీఎల్ నికర లాభం రూ.17,175.23 కోట్లుగా నమోదైంది. 2024-25 లాభం రూ.7,271.32 కోట్లతో పోలిస్తే ఇది రెట్టింపునకు పైగా అధికం. 2023-24 ఆర్థిక సంవత్సరంలో నమోదైన రూ.14,694 కోట్లకు మించి, 2025-26లో లాభం నమోదుకావడం గమనార్హం. 2025-26లో 26.04 మిలియన్ టన్నుల ముడి చమురును సంస్థ శుద్ధి చేసింది. కంపెనీ చరిత్రలో ఇదే ఇప్పటివరకు అత్యధికం. సంస్థ విక్రయాలు 3.3% పెరిగి 51.45 మిలియన్ టన్నులుగా నమోదయ్యాయి.

జనవరి- మార్చిలో హెచ్‌పీసీఎల్ స్టాండలోన్ నికర లాభం రూ.4,901.50 కోట్లుగా నమోదైంది 2024-25 ఇదే కాల లాభం రూ.3,354.98 కోట్ల కంటే ఇది 46% అధికం. పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావంతో, మార్చిలో అంతర్జాతీయంగా ముడి చమురు ధర బాగా పెరిగినా.. దేశీయంగా పెట్రోలు, డీజిల్ రిటెయిల్ ధరలు సవరించనందున ఇతర ప్రభుత్వ రంగ చమురు విక్రయ సంస్థలతో పాటు హెచ్‌పీసీఎల్ కూడా భారీగా నష్టపోయింది. అయినా జనవరి- మార్చిలో రికార్డు లాభాన్ని సంస్థ నమోదుచేయడం గమనార్హం. అయితే ప్రస్తుత త్రైమాసికం (ఏప్రిల్- జూన్) కష్టంగానే ఉండొచ్చని, సంస్థ నష్టాలను నమోదు చేసే అవకాశం ఉందని హెచ్‌పీసీఎల్ ఛైర్మన్, ఎండీ వికాస్ కౌశల్ తెలిపారు. సమీక్షిస్తున్న త్రైమాసికంలో బ్యారెల్ ముడి చమురును ఇంధనంగా మార్చడం ద్వారా 8.79 డాలర్లను సంస్థ ఆర్జించింది. రూ.10 ముఖ విలువ గల ఒక్కో షేరుపై రూ.19.25ను తుది డివిడెండుగా డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది.

## అమెరికాకు నిలిచిన మసాలా ఎగుమతులు...




ముంబై, మే, 15 (సూర్యసేన ప్రతినిధి): అమెరికా సామ్రాజ్యవాదంతో పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధోన్మాదం భారత ఎగుమతులను తీవ్ర ప్రభావితం చేస్తోంది. భారత సుగంధ ద్రవ్యాల ఎగుమతులు స్తంభించాయి. భారత్ నుండి ఏటా సుమారు 500 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.4700 కోట్లు) విలువైన మసాలా దినుసులు అమెరికాకు ఎగుమతి అవుతుండగా.. ప్రస్తుత అనిశ్చితి వల్ల అక్కడి కొనుగోలుదారులు కొత్త ఆర్డర్లు ఇచ్చేందుకు వెనుకాడుతున్నారు. సాధారణంగా ప్రతి ఏటా నవంబర్ నెలలో ఎగుమతిదారులు, కొనుగోలుదా రులు ప్రాథమిక ఒప్పందాలు చేసుకున్నప్పటికీ, ప్రస్తుతం షిప్పింగ్ మార్గాల్లో అంతరాయం, పెరిగిన బీమా ప్రీమియంలు, యుద్ధ రిస్క్ సర్‌ఛార్జీల కారణంగా కొనుగోలుదారుల నుండి ఎటువంటి స్పందన రావడం లేదని ఎగుమతిదారులు వాపోతున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మసాలా దిగుమతుల సాగు విస్తీర్ణం 5.09 మిలియన్ హెక్టార్లకు లేదా 1.4 శాతం పెరిగి ఉత్పత్తి 12.99 మిలియన్ టన్నులకు చేరుకున్నప్పటికీ, ఎగుమతులు నిలిచిపోవడంతో దేశీయంగా మిగులు నిల్వలు పెరిగి ధరలు పడిపోయే ప్రమాదం ఉందని ఈ రంగం నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మిరియాలు, యాలకులు, మిరపకాయలు, ధనియాలు, కరివేపాకు పొడి వంటి ఉత్పత్తుల ఎగుమతులపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. యుద్ధం కారణంగా సముద్ర మార్గాల్లో రవాణా ఖర్చులు భారీగా పెరగడం మరియు కంటైనర్ల కొరత ఏర్పడటంతో ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ మార్కెట్లను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రస్తుత అనిశ్చితి వల్ల అక్కడి కొనుగోలుదారులు కొత్త ఆర్డర్లు ఇచ్చేందుకు వెనుకాడుతున్నారు. సాధారణంగా ప్రతి ఏటా నవంబర్ నెలలో ఎగుమతిదారులు, కొనుగోలుదా రులు ప్రాథమిక ఒప్పందాలు చేసుకున్నప్పటికీ, ప్రస్తుతం షిప్పింగ్ మార్గాల్లో అంతరాయం, పెరిగిన బీమా ప్రీమియంలు, యుద్ధ రిస్క్ సర్‌ఛార్జీల కారణంగా కొనుగోలుదారుల నుండి ఎటువంటి స్పందన రావడం లేదని ఎగుమతిదారులు వాపోతున్నారు. "యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి అమెరికా కొనుగోలుదారుల నుండి ఎటువంటి ఆర్డర్లు లేవు. ఇది ఎగుమతిదారులలో ఆందోళన కలిగిస్తోంది. అనిశ్చితి, రవాణా ఇబ్బందుల వల్ల రైతులు తమ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించక ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి" అని ఓ ఎగుమతిదారు తెలిపారు.

## జియో ప్లాట్‌ఫామ్స్ ఎండీగా ఆకాశ్ అంబానీ...




దిల్లీ: మే, 15 (సూర్యసేన ప్రతినిధి): రిలయన్స్‌కు చెందిన డిజిటల్ సేవల సంస్థ జియో ప్లాట్‌ఫామ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆకాశ్ అంబానీ నియమితులయ్యారు. ఏప్రిల్ 9 నుంచి ఈ నియామకం అమల్లోకి వచ్చినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఐదేళ్ల కాలం పాటు

ఆయన ఆ పదవిలో కొనసాగుతారని మే 7న సమర్పించిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓకు సన్నద్ధమవుతున్న వేళ ఈ నియామకం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఏడాది మే నెలాఖరున లేదా జూన్‌లో ఐపీఓకు సంబంధించి ముసాయిదా పత్రాలను సెబీకి సమర్పించే అవకాశం ఉంది. జియో ప్లాట్‌ఫామ్ టెలికాం విభాగమైన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ బోర్డులో 2014 అక్టోబర్ నుంచి ఆకాశ్ అంబానీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2022 జూన్‌లో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన నేతృత్వంలో జియో 2016లోనే కేవలం ఆరు నెలల వ్యవధిలో 10 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సొంతం చేసుకుంది. 2026 ఆర్థిక సంవత్సరానికి రూ.30వేల కోట్ల నికర లాభాన్ని రూ.1.46 లక్షల కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది.

## 2030 నాటికి భారత ఆర్థిక వ్యవస్థకు ఏఐ జోష్



ముంబై, మే, 15 (సూర్యసేన ప్రతినిధి): 500 బిలియన్ డాలర్ల సంపద సృష్టే లక్ష్యం! ఐబీఎం - ఇండియాఏఐ సంయుక్త నివేదిక భారతదేశం మరో పారిశ్రామిక విప్లవానికి వేదిక కాబోతోంది. 2030 నాటికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత దేశ ఆర్థిక వ్యవస్థకు ఏకంగా 500 బిలియన్ డాలర్లకు పైగా అదనపు విలువను జోడించనుందని తాజా నివేదిక వెల్లడించింది. ఐబీఎం ఇన్‌స్టిట్యూట్ ఫర్ బిజినెస్ వాల్యూ, కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖకు చెందిన 'ఇండియాఏఐ' సంయుక్తంగా రూపొందించిన 'ప్రామిస్ టు పవర్: హౌ ఏఐ ఈజ్ రిడిఫైనింగ్ ఇండియా ఎకనామిక్ ఫ్యూచర్' అనే నివేదికలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని నివేదిక ఆశాభావం వ్యక్తం చేసింది. సర్వేలో పాల్గొన్న 73% మంది వ్యాపార దిగ్గజాలు 2030 నాటికి భారత్ ప్రపంచ ఏఐ లీడర్‌గా అవతరిస్తుందని నమ్ముతున్నారు.

## అమెరికా దిగ్గజ సంస్థల్లో భారీగా లేఆఫ్‌లు!

ముంబై, మే, 15 (సూర్యసేన ప్రతినిధి): ప్రముఖ నెట్‌వర్కింగ్ సంస్థ 'సిస్కో'.. మరోవిడత ఉద్యోగ కోతలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో దాదాపు 4,000 మందిని తొలగించాలని యోచిస్తున్నట్లు తెలిపింది (జఊంఎశీ శ్రీఖఎశీటటం). ఇది మొత్తం సిబ్బందిలో 5 శాతం కంటే తక్కువని పేర్కొంది. దీర్ఘకాలిక వృద్ధికి సంబంధించిన రంగాల వైపు పెట్టుబడులను మళ్లించే ప్రయత్నంలో భాగంగానే ఈ మార్పులు ఉన్నాయని సీఈవో చక్ రాబిన్స్ వివరించారు. మరోవైపు.. మూడో త్రైమాసికంలో 12 శాతం వృద్ధితో 15.8 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరినట్లు కంపెనీ వెల్లడించింది. మైక్రోసాఫ్ట్ నేతృత్వంలోని లింక్డిన్ వందల సంఖ్యలో ఉద్యోగాలను తొలగించనుంది. మొత్తం ఉద్యోగుల్లో 5 శాతం అంటే దాదాపు 875 మందిని తొలగిస్తున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా సంస్థాగతంగా నిలదొక్కుకునేందుకు పలు మార్పులు అమలుచేశామని ఈ అమెరికా సంస్థ ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. మరోవైపు వాల్‌మార్ట్ 1000 మంది ఉద్యోగులను తొలగించనుంది లేక వేరే విభాగాలకు బదిలీ




చేయనుంది. ఈ విషయాన్ని అమెరికాకు చెందిన ప్రముఖ సంస్థ వాల్‌మార్ట్ వెల్లడించింది. గ్లోబల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రొడక్ట్ బృందాలను విలీనం చేయనుంది.



# స్పిరిట్ వర్సెస్ వారణాసి...




ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ లోని మూవీ లవర్స్ అందరూ మన టాలీవుడ్ వైపు చూసే సంవత్సరం. రెబల్ స్టార్ ప్రభాస్ హీరో గా నటిస్తున్న 'స్పిరిట్', మహేష్ బాబు –రాజమౌళి కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'వారణాసి', ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'డ్రాగన్', అల్లు అర్జున్ – అట్లీ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న మహేష్ బాబు 23 , ఇలా ఇంటర్నేషనల్ మార్కెట్ లను షేక్ చేసే సినిమాలన్నీ ఒకే సంవత్సరం లో రాబోతున్నాయి. అయితే మార్కెట్ లో విపరీతమైన క్రేజ్ ని సంపాదించుకున్న ప్రభాస్ స్పిరిట్, మహేష్ బాబు వారణాసి చిత్రాలు మాత్రం ఒకే నెలలో విడుదల కాబోతున్నాయి అనేది లేటెస్ట్ గా ఫిలిం నగర్ లో వినిపిస్తున్న వార్త. డైరెక్టర్ సందీప్ వంగ 'స్పిరిట్' చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్టు అధికారిక ప్రకటన చేసాడు. వారణాసి' చిత్రాన్ని కూడా ప్రస్తుతానికి అదే నెలలో విడుదల చేసే ప్లాన్ లో ఉన్నాడట డైరెక్టర్ రాజమౌళి.

ఈ ఏడాది సెప్టెంబర్ లోపు ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ కార్యక్రమాలు మొత్తం పూర్తి అవుతాయట. కేవలం సంబంధించిన వర్క్ మీద మాత్రమే ఫోకస్ పెడతారట మేకర్స్. ఈ సినిమా ఎఈచీ వర్క్ కోసం ఏకంగా హాలీవుడ్ సంస్థలు పని చేయబోతున్నాయట. ఇప్పటికేకొంత పార్ట్ఈచీ ని కూడా పూర్తి చేసినట్టు తెలుస్తోంది. మహేష్ బాబు శ్రీ రాముడి లుక్ లో కనిపించే షాట్ ని వేరే లెవెల్ లో షూట్ చేశారట మేకర్స్. ఇదిఈ ఏడాది మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసే అవకాశాలు ఉన్నాయట.

ఈ లుక్ వచ్చిన తర్వాత సోషల్ మీడియా లో మొత్తం షేక్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.కానీ ఈ చిత్రం 'స్పిరిట్' తో పోటీ పడితే పూర్తి స్థాయి పొటెన్షియల్ని చూపించడం కష్టమేనా?.కేవలం వారణాసి కి మాత్రమే కాదు, స్పిరిట్ చిత్రానికి కూడా బాక్స్ ఆఫీస్ వద్ద పూర్తి స్థాయి పొటెన్షియల్ చూపించేఅవకాశం ఉండదు. రెండు కూడా 3000 కోట్ల గ్రాస్ వసూ ళ్లనురాబట్టే సత్తా ఉన్న సినిమాలే. కాబట్టి ఇప్పుడు ఎలా ఉన్నా విడుద లసమయానికి కచ్చితంగా ఎదో ఒక సినిమా వెనక్కివెళ్తుందని, టాలీవుడ్ లో ఇది వరకు ఇలాంటివి చాలానే జరిగాయని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరగబోతుంది అనేది.

# రవితేజకు కొత్త ఆశలు రేపుతున్న 'ఇరుముడి'




మాస్ మహారాజ్ రవితేజ కెరీర్ గత కొన్నేళ్లుగా ఆశించిన స్థాయిలో సాగడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ, ప్రేక్షకుల్లో ఆ సినిమాలు పూర్తి సంతృప్తిని కలిగించలేకపోయాయి. మాస్ ఇమేజ్‌కు కాస్త విరామం ఇచ్చి, క్లాస్ టచ్‌తో చేసిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కూడా సంక్రాంతి బరిలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. .

దీంతో రవితేజ తదుపరి ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ క్రమంలోనే ఆయన దర్శకుడు శివ నిర్వాణతో చేతులు కలిపారు. ఈ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. అయ్యప్ప స్వామి మాలధారణలో రవితేజ కనిపించిన లుక్ సోషల్ మీడియాలో మంచి స్పందన తెచ్చుకుంది.

పోస్టర్ చూసిన వెంటనే ఒక డివోషనల్ ఫీల్, పాజిటివ్ వైబ్స్ కలుగుతున్నాయన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయ్యప్ప మాలధారణలో ఇరుముడికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ఈ సినిమాలో ఎమోషనల్‌గా, డీప్‌గా చూపించబోతున్నా రని సమాచారం.

సెన్సిటివ్,క్లాస్ కథనాలతో పేరు తెచ్చుకున్న శివనిర్వాణ ఈసారి డివోషనల్ టచ్‌తో కథను తెరకెక్కిస్తుండటంతో అంచ నాలు మరింత పెరిగాయి. మాస్‌కు భిన్నంగా, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా ద్వారా రవితేజ కొత్త ఇమేజ్‌ను ఆవిష్కరించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రానికి జీ.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఇక అయ్యప్ప మాలధారణ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, 2026 ఎండింగ్‌లో సినిమాను విడుదలచేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద 'ఇరుముడి' రవితేజ కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుందా? అనే ఆసక్తి ఇండస్ట్రీలోనూ, అభిమానుల్లోనూ పెరుగుతోంది.

# దేవర 2 షూటింగ్ పై ఫుల్ క్లారిటీ ఇచ్చిన నిర్మాత సుధాకర్




యంగ్ టైగర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ హీరో–హీరోయిన్లుగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన దేవర పార్ట్–1 పాన్–ఇండియా స్థాయిలో భారీ సక్సెస్ సాధించిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందా? లేదా? అనే అనుమానాలు ప్రేక్షకులల్లో పెరుగుతున్న వేళ... నిర్మాత మిక్కిలినేని సుధాకర్ స్పష్టమైన అప్‌డేట్ ఇచ్చారు. ఒక ప్రైవేట్ ఈవెంట్‌లో సుధాకర్ మాట్లాడుతూ...దేవర2 షూటింగ్ ఈ ఏడాది మే నెలలో ప్రారంభమవుతుంది. అలాగే ఈ సినిమాను 2027లో థియేటర్లలో విడుదల చేస్తాం!! అంటూ స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ వ్యాఖ్యలు ఎన్టీఆర్ ఫ్యాన్స్‌లో సంతోషాన్ని నింపాయి. గత కొన్ని నెలలుగా ‹దేవర 2›పై ఎలాంటి అప్‌డేట్ రాకపోవడంతో, సీక్వెల్ రద్దు అవుతుందేమో అనే డౌట్స్ నెలకొన్నాయి. కానీఇప్పుడు నిర్మాత చేసిన ప్రకటనతో అనుమానాలు తొలగిపోయాయి. కొరటాల శివ–ఎన్టీఆర్ కాంబినేషన్ ఇప్పటికే ‹జనతా గ్యారేజ్›, ‹దేవర›తో బ్యాక్–టు–బ్యాక్ సూపర్ హిట్స్ ఇచ్చింది. ఇప్పుడు ‹దేవర 2›తో హ్యాట్రిక్ హిట్ కొట్టాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. సోషల్ మీడియాలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఇప్పుడు జోష్‌లో ఉన్నారు – దేవర 2 కోసం వెయిట్ చేస్తున్నాం, హ్యాట్రిక్ హిట్ ఖచ్చితం అంటూ పోస్టులు పెడుతున్నారు.

# జూలై బరిలోకి చిరంజీవి..




'మన శంకరవరప్రసాద్‌గారు' సినిమాతో ఈ సంక్రాంతికి బ్లాక్ బస్టర్ అందుకున్నాడు అగ్ర కథానాయకుడు చిరంజీవి. ఇప్పటివరకు ఈ చిత్రం రూ.360 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈభారీ విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న చిరు ఇప్పుడు తన తదుపరి సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్ 'విశ్వంభర'ను వెండితెరపైకి తెచ్చేందుకు వేగంగా అడుగులు వేస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. గతేడాదే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం వీఎఫ్ఎక్స్ పనుల వలన ఆలస్యం అవుతూ వస్తుంది.


అయితే ప్రస్తుతం గ్రాఫిక్స్ పనులు తుది దశకు చేరుకోవడంతో, జూలై తొలి వారంలో ముఖ్యంగా జూలై 9 లేదా 10వ తేదీన సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

ఈ విషయంపై ఇటీవల జరిగిన విలేకర్ల సమావేశంలో చిరంజీవి కూడా సానుకూలంగా స్పందిస్తూ, జూలైలో సినిమా వచ్చే అవకాశముందని ధృవీకరించినట్లు తెలుస్తుంది. క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడకూడదనే ఉద్దేశంతో మేకర్స్ సుమారు రూ.75కోట్ల వరకు కేవలం గ్రాఫిక్స్ కోసమే ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు.

# శ్రీలీల రచ్చ..

పెళ్లి సందడి' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన శ్రీలీల చాలా తక్కువ సమయంలోనే యూత్‌లో భారీ క్రేజ్ సంపాదించుకుంది. అందం, ఎనర్జిటిక్ డ్యాన్స్‌లు, చురుకైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె వరుస అవకాశాలను అందుకుంటూ స్టార్ హీరోయి న్‌గా ఎదిగింది. పెద్ద హీరోలతో పాటు యువ హీరోల సరసన కూడా నటిస్తూ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల శ్రీలీల ఓ విద్యాసంస్థ కార్యక్రమంలో పాల్గొని మరోసారి వార్తల్లో నిలిచింది. పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైంది. విద్యార్థులతో కలిసి స్టేజ్‌పై డ్యాన్స్ చేస్తూ, వారితో సరదాగా ముచ్చటిస్తూ అందరినీ ఉత్సాహపరిచింది. తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఈ ప్రాంతానికి ఎప్పుడో వచ్చానని, మళ్లీ రావడం ఆనందంగా ఉందని తెలిపింది.

చదువుతో పాటు లక్ష్యాలను కూడా స్పష్టంగా పెట్టుకోవాలని విద్యార్థులకు సూచించిం ది. స్టేజ్‌పై మాట్లాడుతున్న సమయంలో విద్యార్థులు డ్యాన్స్ చేయమని కోరగా, శ్రీలీల సరదాగా స్పందించి అందరినీ నవ్వుల్లో ముంచె త్తింది. ఆమె చెప్పిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూనె టిజన్లలో చర్చనీయాం శమయ్యాయి. అభిమానులు ఆమె హ్యూమర్ సెన్స్‌ను మెచ్చుకుం టున్నారు. అయితే తే డ్యాన్స్ చేయమని కింద ఉన్న అబ్బాయిలు గట్టిగా అరవడంతో శ్రీలీల స్పందిస్తూ.."నిజంగా పెళ్ళాన్ని అడిగినట్లు అడిగారు..డ్యాన్స్ చేద్దాం.. కమాన్" అని అనడంతో పిల్లలు డ్యాన్స్ వేసి చప్పట్లు కొట్టారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు.



# రావిపూడి అనిల్ తో నవీన్ సినిమా ఫైట్





ఒక సినిమా తీసి సక్సెస్ ని సాధించాలంటే చాలా కష్టంతో కూడుకున్న పని ఎందుకంటే ఆ సినిమా కథ ఏ జానర్ కి చెందిందిఆ సినిమాను ప్రేక్షకుడికి నచ్చేట్టుగా ఎలా చేయాలి అని దర్శకుడు అనునిత్యం మధనపడుతూ ఒక బెస్ట్ ప్రొడక్ట్ ఇవ్వడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తాడు. ఇక ఇలాంటి సందర్భంలోనే ప్రస్తుతం నవీన్ పోలిశెట్టి లాంటి యంగ్ హీరో సైతం ఒక బెస్ట్ సినిమాను ప్రేక్షకులకు అందించడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నాడు. ఈయన సినిమా సినిమాకిమధ్య చాలా ఎక్కువ గ్యాప్ తీసుకుంటాడు. తక్కువ సినిమాలు చేసిన కూడా ప్రేక్షకుడికి నచ్చే సినిమాలు చేయాలనే ఆయన ముందుకు సాగుతున్నాడు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ', 'జాతి రత్నాలు', 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' లాంటి సినిమాలతో మంచి గుర్తింపును సంపాదించుకున్నాడు. ఇప్పుడు 'అనగనగా ఒక రాజు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. సంక్రాంతి కానుకగా జనవరి 14వ తేదీన ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇక ఇలాంటి క్రమంలోనే దసర పండుగను పురస్కరించుకొని అనగన గా ఒక రాజు సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ ని చేపట్టారు. నవీన్ పోలిశెట్టి గోదారి గట్టున నడుచుకుంటూ వెళ్తుంటే కొంతమం ది ప్రేక్షకులు అతన్ని కలిసి ఏం బాబు ఇలా వెళ్తున్నావు నీ ఫేస్ బ్రైట్‌గా వెలిగిపోతుంది అని అడగగా, మన సినిమా గురించి మీకు తెలుసు కదా అని నవీన్ పోలిశెట్టి అడుగుతాడు. వాళ్లు మాకెందుకు తెలియదు 'అనగనగా ఒక రాజు' అంటూ సినిమా టైటిల్ ని చెప్పేసారు. సినిమా కోసం మేమంతా వెయిట్ చేస్తున్నామంటూ వాళ్ళు చెప్పిన మాటలతో ఇంప్రెస్ అయిన నవీన్ పోలిశెట్టి వాళ్ళందరికి టికెట్లనుఫ్రీగా ఇస్తున్నాను అంటూ ప్రకటించారు. దాంతో తనసినిమాని చాలా డిఫరెంట్ వేలో ప్రజెంట్ చేస్తున్నాడంటూ అలాగే ప్రమోషన్స్ భారీ లెవెల్లో చేస్తున్నాడు అంటూ సోషల్ మీడియా లో కొన్ని కథనలైతే వెలువడుతున్నాయి. ఇక ఇంతకుముందు అనిల్ రావిపూడి లాంటి దర్శకుడు సైతం 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకు భారీగా ప్రమోషన్స్ చేపట్టి సినిమాను జనాల్లోకి తీసుకెళ్లి సూపర్ సక్సెస్ ని సాధించాడు.ఇప్పుడు ఈ సినిమాని సైతం ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి విపరీతమైన ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇక ఈ క్రమంలోనే నవీన్ పోలిశెట్టి లాంటి యంగ్ హీరో సైతం అనిల్ రావిపూడి కి గట్టిపోటీ ఇస్తు ప్రమోషన్స్ చేపట్టడం అనేది నిజంగా చాలా గొప్ప విషయం అంటూ చాలా మంది సినిమా మేధావులు సైతం వాళ్ళ అభిప్రాయాలను తెలియజేస్తుండటం విశేషం

E-PAPER
visit us @ http://e-paper.sooryasena.com



www.sooryasena.com

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com